పప్పుధాన్యాల్లో స్వయం సమృద్ధి దిశగా భారత్!

6

వార్తసంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు...

ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే ఉంది!



5

Published From : Rangareddy VOLUME : 01 Issue : 293 Tuesday, 13-10-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

దద్దరిల్లిన ఢిల్లీ

రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు దిశగా భారీ ర్యాలీ

ప్రజాస్వామ్యం కోసం ఇండియా కూటమి మహా ప్రదర్శన

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలపై న్యాయపరమైన చర్యలు కోరిన విపక్షాలు
- బారికేడ్లతో ర్యాలీని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి పార్టీల నేతల భాగస్వామ్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు విపక్ష నేతల యత్నం
- పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- వీధి నిరసనతో పాటు న్యాయపోరాటానికి కాంగ్రెస్ సిద్ధం

02

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు కాపాడాలనే డిమాండ్లతో దేశ రాజధాని ఢిల్లీ అట్టుడికింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో ఇండియా కూటమి నేతలు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'చలో ఢిల్లీ--మార్చ్ ఫర్ డెమోక్రసీ' నినాదంతో సుప్రీంకోర్టు దిశగా సాగిన ఈ ర్యాలీని పోలీసులు బారికేడ్లతో అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ సహా పలువురు విపక్ష నేతలు ఆందోళనలో పాల్గొన్నారు. మరోవైపు, ఎన్నికల వ్యవహారంపై తమ అభ్యంతరాలను వివరించేందుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు విపక్ష నేతలు ప్రయత్నించగా, న్యాయపరమైన పరిష్కారం కోరేవారు పిటిషన్ దాఖలు చేసుకోవాలని ఆయన సూచించినట్లు సమాచారం. దీంతో వీధి నిరసనలతో పాటు న్యాయపోరాటం ద్వారానూ ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

ఇది మరో స్వాతంత్ర్య పోరాటం

ఓట్ల తొలగింపునకు మోడీ, షా, జ్ఞానేశ్ కుట్ర

- గతంలో అర్హులకు ఓటు హక్కు కల్పించేందుకే ఎస్ఐఆర్
- జనాభా పెరుగుతుంటే ఓట్ల సంఖ్య ఎలా తగ్గుతుంది?
- రాహుల్ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటం
- ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత
- ఎన్నికల సంఘం పనితీరులో పారదర్శకతకు డిమాండ్
- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించొద్దని స్పష్టీకరణ
- తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ఢిల్లీలో సీఎం దిశానిర్దేశం

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేందుకు దేశవ్యాప్తంగా ఉద్యమిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య ఎందుకు తగ్గుతోందని ప్రశ్నించిన ఆయన, ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

న్యూఢిల్లీ,

దేశ ప్రజల ఓటు హక్కును కాపాడుకునేందుకు తాము చేస్తున్న పోరాటం మరో స్వాతంత్ర్య ఉద్యమమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల నాయకత్వంలో ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి స్వేచ్ఛ, స్వపరిపాలన తెచ్చిపెందుకు అనాడు కాంగ్రెస్ నాయకులు పోరాడారని, ఇప్పుడు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకునేందుకు పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

-మిగతా 2 లో

02

ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు
- తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర అర్లేకర్
- కేరళకు ఓం ప్రకాశ్ మాథుర్ బదిలీ
- ఒడిశా గవర్నర్‌గా బ్రజ్ మోహన్ నియామకం
- కర్ణాటకకు సుధా యాదవ్ ఎంపిక
- ఉత్తరాఖండ్ గవర్నర్‌గా ధాల్ సింగ్ బిసేన్
- సిక్కిం గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్
- ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు

02

ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణుల పరీక్షలు

- తూర్పు సముద్ర జలాల దిశగా క్షిపణుల ప్రయోగం
- ప్యోంగ్యాంగ్ నుంచి పరీక్షించినట్లు దక్షిణ కొరియా వెల్లడి
- ఓ క్షిపణి 900 కిలోమీటర్లకు పైగా ప్రయాణించినట్లు సమాచారం
- 17 నిమిషాల వ్యవధిలో రెండు క్షిపణులను గుర్తించిన జపాన్
- తొలి క్షిపణి 220 కిలోమీటర్లు ప్రయాణించినట్లు అంచనా
- రెండో క్షిపణి దూరం 910 కిలోమీటర్లుగా గుర్తింపు
- హైపర్‌సోనిక్ ఆయుధ పరీక్ష జరిగి ఉండొచ్చని జపాన్ అనుమానం
- కొరియా దేశాల మధ్య ఉద్రిక్తతల వేళ తాజా ప్రయోగాలు

మహిళలకు 50 శాతం సీట్లు

- రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు ప్రాధాన్యం
- ప్రకటించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
- మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని వెల్లడి
- బంజారాహిల్స్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు
- మహిళా నాయకులతో కలిసి బతుకమ్మ ఆడిన కవిత
- మహిళలు, బహుజనుల అభ్యున్నతికి కృషి చేస్తామని హామీ
- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక
- భావితరాలకు బతుకమ్మ పాటలను అందించాలని పిలుపు

హైదరాబాద్,

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తామని, తమ పార్టీ తరఫున రిజర్వేషన్లతో సంబంధం లేకుండా మహిళలకు 50 శాతం సీట్లు కేటాయిస్తామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. రాజకీయాల్లో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు మహిళలు, బహుజనుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. బంజారాహిల్స్‌లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా నాయకులతో కలిసి బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ సంబురాలు చేసుకున్నారు. అనంతరం గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

-మిగతా 2 లో

సౌదీపై ఎడతెగని దాడులు

- క్షిపణుల వర్షం కురిపిస్తున్న హౌతీలు
- దమ్మామ్ విమానాశ్రయంపై ఎటాక్
- తాజా దాడుల్లో ఒకరు మృతి.. 11 మందికి గాయాలు
- క్షతగాత్రుల్లో ముగ్గురు భారతీయులు.. ఐసీయూలో చికిత్స

రియాద్:

సౌదీ అరేబియాపై హౌతీ రెబెల్స్ దాడులు ఆగడం లేదు. సౌదీలోని ప్రధాన విమానాశ్రయాలపై వరుస దాడులు చేస్తున్న హౌతీలు, తాజాగా దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుపై క్షిపణులతో విరుచుకుపడ్డారు. అటు రియాద్‌లోని కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై మరోసారి దాడిచేశారు. తాజా దాడిలో ఒక పాకిస్తాన్ జాతీయుడు మరణించగా,

-మిగతా 2 లో

రైతుల కన్నా బీరు ఫ్యాక్టరీలే ముఖ్యమా?

రైతుల కష్టాలపై ప్రభుత్వానికి పట్టింపు లేదన్న హరీశ్‌రావు

- ఎల్‌నినో హెచ్చరికలున్నా ముందస్తు చర్యలు తీసుకోలేదని విమర్శ
- విద్యుత్ కోతలతో ఎండిపోతున్న పంటలు
- బొగ్గు నిల్వలు, విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో నిర్లక్ష్యం
- సాగు, తాగునీటి ఇబ్బందుల మధ్య మద్యం కంపెనీలకు నీళ్లా?
- సింగూరు మరమ్మతుల పేరుతో 29 టీఎంసీలు ఖాళీ చేశారని ఆరోపణ
- రేవంత్ నీళ్లు వదులుతుంటే.. చంద్రబాబు ఒడిసిపడుతున్నారని వ్యాఖ్య
- తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ధ్వజం

హైదరాబాద్

రాష్ట్రంలో విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యమే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు విమర్శించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతుల కంటే ప్రభుత్వానికి ముఖ్యమైన అంశాలు ఏమున్నాయని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో తగ్గిన వలసలు కాంగ్రెస్ పాలనలో మళ్లీ

-మిగతా 2 లో

02

ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుంది!

- జంతర్ మంతర్ గుర్తింపు రద్దుపై అభిజీత్ దీప్కే ఆగ్రహం
- నిరసనలంటేనే కేంద్రానికి సమస్య అంటూ విమర్శలు
- ప్రజాస్వామ్యాన్ని కూడా రద్దు చేస్తారా అని మోదీపై ప్రశ్న
- నిరసనలకు మూడు కొత్త వేదికలను గుర్తించిన ఢిల్లీ పోలీసులు
- ఎస్ఐఆర్ వివాదంపై జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద కట్టుదిట్టమైన భద్రత.. నిరసనకారుల అరెస్టులు

వార్తసంధ్య
www.vaarthasandhya.com

ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుంది!

- జంతర్ మంతర్ గుర్తింపు రద్దుపై అభిజీత్ దీప్కే ఆగ్రహం
- నిరసనలంటేనే కేంద్రానికి సమస్య అంటూ విమర్శలు
- ప్రజాస్వామ్యాన్ని కూడా రద్దు చేస్తారా అని మోదీపై ప్రశ్న
- నిరసనలకు మూడు కొత్త వేదికలను గుర్తించిన ఢిల్లీ పోలీసులు
- ఎస్ఐఆర్ వివాదంపై జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు ప్రతిపక్షాల డిమాండ్
- జంతర్ మంతర్ వద్ద కట్టుదిట్టమైన భద్రత.. నిరసనకారుల అరెస్టులు

న్యూఢిల్లీ:
ఢిల్లీలో నిరసనలకు వేదికగా ఉన్న జంతర్ మంతర్ గుర్తింపును రద్దు చేయడంపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక దేశమంతా జంతర్ మంతర్ అవుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజలు నిరసన తెలపడం కేంద్రానికి సమస్యగా మారిందని విమర్శించారు. జంతర్ మంతర్ హోదాను రద్దు చేసిన ప్రధాని మోదీ, రేపు ప్రజాస్వామ్యాన్ని కూడా రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. నిరసనల కోసం రామ్‌లీలా మైదానం, బురారీ మైదానం, సీబీడీ మైదానాలను కొత్త వేదికలుగా గుర్తించారు. మరోవైపు, ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) వివాదంపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు, సీజేపీ ఆందోళనలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద భద్రతను పెంచి, నిరసనకారులను పోలీసులు అరెస్టు చేస్తున్నారు.

ఆరు రాష్ట్రాలకు కొత్త గవర్నర్లు

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు
- తమిళనాడు గవర్నర్‌గా రాజేంద్ర అర్లేకర్
- కేరళకు ఓం ప్రకాశ్ మాథుర్ బదిలీ
- ఒడిశా గవర్నర్‌గా బ్రజ్ మోహన్ నియామకం
- కర్ణాటకకు సుధా యాదవ్ ఎంపిక
- ఉత్తరాఖండ్ గవర్నర్‌గా ధాల్ సింగ్ బిసేన్
- సిక్కిం గవర్నర్‌గా దుష్యంత్ గౌతమ్
- ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు

న్యూఢిల్లీ:
ఆరు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కేరళ గవర్నర్‌గా ఉంటూ తమిళనాడుకు అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌కు తమిళనాడు పూర్తి స్థాయి గవర్నర్‌గా బాధ్యతలు అప్పగించారు. సిక్కిం గవర్నర్‌గా ఉన్న ఓం ప్రకాశ్ మాథుర్‌ను కేరళకు బదిలీ చేశారు. ఇక ఒడిశా గవర్నర్‌గా మాజీ ఎంపీ బ్రజ్ మోహన్‌ను నియమించారు. మాజీ ఎంపీ సుధా యాదవ్‌కు కర్ణాటక గవర్నర్ బాధ్యతలు అప్పగించారు. మధ్యప్రదేశ్‌కు చెందిన ధాల్ సింగ్ బిసేన్‌ను ఉత్తరాఖండ్ గవర్నర్‌గా నియమించారు. బీజేపీ మాజీ నేత దుష్యంత్ గౌతమ్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నియామకాలతో ఆరు రాష్ట్రాల్లో గవర్నర్ల బాధ్యతల్లో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

మహిళలకు 50 శాతం సీట్లు

మొదటి తరువాయి

పార్టీ కార్యాలయంలో సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందని కవిత పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర పార్టీలు మహిళా రిజర్వేషన్లను అమలు చేసినా, చేయకపోయినా తమ పార్టీ మాత్రం మహిళలకు సగం సీట్లు కేటాయిస్తుందని స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు రాజకీయ ప్రాతినిధ్యం ఎంతో అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని కవిత అన్నారు. ప్రతి ఒక్కరూ బతుకమ్మ పాటలను నేర్చుకుని, వాటిని భావితరాలకు అందించాలని సూచించారు. తనకు బతుకమ్మ పండుగ అంటే ఎంతో ఇష్టమని పేర్కొంటూ, గౌరమ్మ ఆశీస్సులతో తెలంగాణ ఆడబిడ్డలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

సౌదీపై ఎడతెగని దాడులు

మొదటి తరువాయి

మరో 11 మంది గాయపడినట్లు సౌదీ ప్రభుత్వం వెల్లడించింది. దాడుల వల్ల విమానాశ్రయంలోని ప్యాసింజర్ టెర్మినల్‌లో చెలరేగిన మంటలను అదుపు చేసినట్లు పేర్కొంది. మరోవైపు సౌదీ ఇంధన దిగ్గజం అరామ్‌కోకు చెందిన రెండు కేంద్రాలపై కూడా దాడులు చేసినట్లు హౌతీలు ప్రకటించారు. దశాబ్దకాలంలో సౌదీ భూభాగంపై జరిగిన అత్యంత ఘోరమైన దాడుల్లో ఆదివారం హౌతీలు చేసిన దాడి ఒకటి. సౌదీ రాజధానిలోని రవాణా కేంద్రాలను తమ దళాల యుద్ధక్షేత్రంగా హౌతీలు అభివర్ణించారు. వాటిపై ఇంకా దాడులు కొనసాగిస్తామని హెచ్చరించారు. అలా ప్రకటించిన కొద్ది గంటలకే కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఓ క్షిపణి తాకిందని, అక్కడ మంటలు చెలరేగాయని సౌదీ సంకీర్ణ దళాలు వెల్లడించాయి. మరో క్షిపణిని గాలిలోనే తమ దళాలు అడ్డుకున్నాయని పేర్కొంది. దమ్మామ్‌లోని కింగ్ ఫహద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్ట్‌పై డ్రోన్‌ను కూల్చేశామని తెలిపింది. అలాగే సోమవారం తెల్లవారుజామున, దక్షిణ సౌదీ నగరంలోని ఖమీస్ ముషైత్ సైనిక స్థావరం వైపు దూసుకొచ్చిన హౌతీ బాలిస్టిక్ క్షిపణిని కూడా అడ్డుకుని, ఉంటుందని వెల్లడించారు. సదస్సుకు హాజరైన అంతర్జాతీయ ప్రతినిధుల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, అయితే ముప్పు పూర్తిగా తొలగిపోయిందని భావించరాదని సూచించారు.

ఐసీసీలో ముగ్గురు భారతీయులు

రియాద్‌లో ఉన్న కింగ్ ఖలీద్ అంతర్జాతీయ విమానాశ్రయంపై జరిగిన దాడిలో గాయపడిన ముగ్గురు భారతీయులు ప్రస్తుతం ఐసీసీలో చికిత్స పొందుతున్నారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయం సోమవారం వెల్లడించింది.

దద్దరిల్లిన ఢిల్లీ

- రాహుల్ గాంధీ నేతృత్వంలో సుప్రీంకోర్టు దిశగా భారీ ర్యాలీ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్
- ఓటర్ల జాబితా సవరణల్లో అక్రమాలపై న్యాయపరమైన చర్యలు కోరిన విపక్షాలు
- బారికేడ్లతో ర్యాలీని అడ్డుకున్న ఢిల్లీ పోలీసులు
- కాంగ్రెస్‌తో పాటు ఇండియా కూటమి పార్టీల నేతల భాగస్వామ్యం
- సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు విపక్ష నేతల యత్నం
- పిటిషన్ దాఖలు చేసుకోవాలని సూచించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- వీధి నిరసనతో పాటు న్యాయపోరాటానికి కాంగ్రెస్ సిద్ధం

న్యూఢిల్లీ,
కాంగ్రెస్ పార్టీ చేపట్టిన భారీ ర్యాలీతో దేశ రాజధాని ఢిల్లీ రాజకీయంగా వేడెక్కింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలు, ఇండియా కూటమి నేతలు 'చలో ఢిల్లీ--మార్చ్ ఫర్ డెమోక్రసీ' నినాదంతో సుప్రీంకోర్టు దిశగా ప్రదర్శన నిర్వహించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాల సవరణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ర్యాలీ సుప్రీంకోర్టు వైపు సాగుతుండగా భగవాన్ దాస్ రోడ్డు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లు నిరసనకారులను అడ్డుకున్నాయి. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ఓటు హక్కును పరిరక్షించాలని, సీఈసీ రాజీనామా చేయాలని నినాదాలు చేస్తూ కార్యకర్తలు ముందుకు సాగేందుకు ప్రయత్నించారు. ర్యాలీకి ముందు నుంచే కానాట్ ప్లేస్, మండీ హౌస్ పరిసరాల్లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు గుమిగూడారు. ఈ నిరసనలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్‌విందర్ సింగ్ సుఖు తదితరులు పాల్గొన్నారు. ఇండియా కూటమిలోని వివిధ పార్టీల నాయకులు కూడా నిరసనకు మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ర్యాలీలో పాల్గొనడంతో కార్యకర్తల్లో ఉత్సాహం కనిపించింది. మరోవైపు, ఎన్నికల వ్యవహారంపై తమ అభ్యంతరాలను వివరించేందుకు ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను కలిసేందుకు ప్రయత్నించారు. అయితే, ఈ అంశాలు ఇప్పటికే న్యాయస్థానం పరిధిలో ఉన్నందున రాజకీయ పార్టీల ప్రతినిధి బృందాన్ని ప్రత్యక్షంగా కలవడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేసినట్లు సమాచారం. సమస్యపై న్యాయపరమైన పరిష్కారం కోరేవారు పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని సూచించారు. చట్ట ప్రకారం పిటిషన్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. సీజేఐని కలిసి వినతిపత్రం సమర్పించాలన్న ప్రయత్నం ఫలించకపోవడంతో, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించినట్లు కథనం పేర్కొంది. వీధుల్లో నిరసనలతో పాటు న్యాయస్థానంలో పిటిషన్ ద్వారా కూడా ఎన్నికల వ్యవహారంపై ఒత్తిడి పెంచేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఓటర్ల జాబితాల సవరణ, ఎన్నికల సంఘం పనితీరుపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న అభ్యంతరాలు తాజా రాజకీయ పరిణామాలతో మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

ఇది మరో స్వాతంత్ర్య పోరాటం

మొదటి తరువాయి

ఓట్ .. దెస్ ' ఆందోళనలో భాగంగా ఢిల్లీ తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడారు. అనాడు స్వాతంత్ర్యం కోసం మైదాన్ గో బ్యాక్ ఉద్యమం సాగింది, ఇప్పుడు ఓటు హక్కు కోసం జ్ఞానేశ్ గో బ్యాక్, ఎస్ఐఆర్ గో బ్యాక్ నినాదాలతో ఉద్యమించాల్సిన అవసరం వచ్చిందని చెప్పారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి, ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని సీఎం ఆరోపించారు.
గతంలోనూ ప్రత్యేక సమగ్ర ఓట్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 1950లో జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియ ద్వారా ఓటు హక్కు లేనివారికి ఓటు హక్కు కల్పించాలని సీఎం గుర్తు చేశారు. తర్వాత ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వాల కాలంలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని గుర్తు చేశారు. అయితే, గతంలో ఓట్ల జాబితాలో పేర్లు లేని అర్హులైన వారిని చేర్చడపైనే ప్రధానంగా దృష్టి పెట్టేవారని అన్నారు. ఇప్పుడు మోడీ, అమిత్ షా పాలనలో మాత్రం ఇప్పటికి ఓటు హక్కు ఉన్నవారిని పేర్లను తొలగించేయత్నం జరుగుతోందని సీఎం మండిపడ్డారు. రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో ఈడీ, సీబీఐ, ఆదాయపు పన్ను శాఖ, నార్కొటిక్స్ విభాగం వంటి సంస్థలను ఉపయోగించుకుందని, ఇప్పుడు వాటితో రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కోవడం కష్టమవుతోందనే ఉద్దేశంతో ఎస్ఐఆర్‌ను తెరపైకి తెచ్చారని సీఎం విమర్శించారు. ఈసీఐ ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ముందుపెట్టి మోడీ ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని నడిపిస్తోందని ఆరోపించారు. పారదర్శకత కోసమే నూతన ఎన్నికల సంఘంలో మార్పులు గతంలో ఎన్నికల సంఘం ఈసీ కమిషనర్ నేతృత్వంలో పనిచేసేదని, అయితే, ఈ సంస్థలో మరింత పారదర్శకత తీసుకువచ్చేందుకు ప్రధానమంత్రి పి.వి.నరసింహారావు ఉన్న సమయంలో ముగ్గురు కమిషనర్ విధానాన్ని తీసుకువచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ప్రధాన ప్రతిపక్ష నేత భాగస్వామ్యంతో నియామక ప్రక్రియ సాగేదన్నారు. మోడీ ప్రభుత్వం 2023లో ఈ విధానాన్ని మార్చి, కమిషనర్ల నియామక ప్రక్రియలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్థానంలో కేంద్ర హోంమంత్రిని చేర్చారని ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా నియమించే సమయంలోనే రాహుల్‌గాంధీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సోషల్ మీడియాలో బీజేపీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టేవారిని లక్ష్యంగా చేసుకుని వారి ఓటు హక్కులను తొలగించే యోచనలో ఉందని సీఎం విమర్శించారు. ఈ ప్రమాణాన్ని తొలత గుర్తించి దేశ ప్రజల దృష్టికి తీసుకువచ్చింది రాహుల్‌గాంధీయేనని సీఎం వెల్లడించారు. ప్రతిపక్ష పార్టీలే కాకుండా అధికార పక్షంలో ఉన్న బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి వంటి వారు కూడా గొంతెత్తారని వ్యాఖ్యానించారు. జ్ఞానేశ్ కుమార్ నియామకంలో ఎలాంటి కుట్ర లేదని మోడీ, అమిత్ షాలు భావిస్తే, ఆయనను తొలగించాలనే డిమాండ్‌పై ఎందుకు స్పందించడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో జరుగుతున్న చర్యల వల్ల రాజకీయమాక అత్తి పొందుతున్నది బీజేపీ మాత్రమేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఓటర్ల జాబితా సవరణలో పూర్తి పారదర్శకత ఉండాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీఎం డిమాండ్ చేశారు శిఎఫ్వ: 2014లో దేశంలో ఉన్న 81 కోట్ల మంది ఓట్లు, 2019లో 91 కోట్లకు, 2024 నాటికి 97 కోట్లకు చేరిందని, అయితే 2026లో ఇప్పటికి 13 కోట్లు ఓట్లను తొలగించారని ఆరోపించారు. ఈ తొలగించే ఓట్లు సంఖ్యను 20 కోట్లకు పెంచే కుట్ర ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు శిఎఫ్వ: 2014లో దేశ జనాభా ఎంత? ప్రస్తుతం ఎంత? అనే వివరాలను పరిశీలించాలన్నారు. జనాభా పెరుగుతున్నప్పుడు ఓట్ల సంఖ్య తగ్గడానికి కారణమేంటని సీఎం ప్రశ్నించారు. దీనికి ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంపై రాష్ట్రపతి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి స్పందించాలని కోరారు. రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థలు ప్రజల సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని సీఎం అన్నారు.

ఓట్లు ఉన్నవారు.. లేనివారంటూ రెండు వర్గాలా?

దేశంలో ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేనివారనే రెండు వర్గాలను సృష్టించే పరిస్థితి ఏర్పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను శ్రీమంతులు, పేదలు అనే వర్గాలుగా విడదీసి, పేదల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని సీఎం ఆలోపించారు. ఓటు హక్కును తొలగించడం ద్వారా కొన్ని వర్గాలను ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏసీసీ పరిశీలకులు సచిన్ సావంత్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణుల పరీక్షలు

సియోల్:
ఉత్తర కొరియా తన ఆయుధ సామర్థ్యాన్ని పెంచుకునే ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా పలు బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించినట్లు దక్షిణ కొరియా సైనిక వర్గాలు వెల్లడించాయి. తూర్పు సముద్ర జలాల దిశగా ఈ ప్రయోగాలు జరిగినట్లు తెలిపాయి. కొరియా దేశాల మధ్య ఇప్పటికే ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. దక్షిణ కొరియా సంయుక్త దళాల ప్రతినిధి జాంగ్ డో యుంగ్ వివరాల ప్రకారం.. ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్యాంగ్ నుంచి క్షిపణులను ప్రయోగించినట్లు గుర్తించారు. ఆ దేశం గత కొన్నేళ్లుగా ప్రధాన విమానాశ్రయాన్ని కీలక క్షిపణి ప్రయోగ కేంద్రంగా ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. పరీక్షించిన క్షిపణుల్లో ఒకటి సుమారు 900 కిలోమీటర్లకు పైగా ప్రయాణించినట్లు జాంగ్ వెల్లడించారు. అయితే ఎన్ని క్షిపణులను గుర్తించారన్న విషయాన్ని ఆయన స్పష్టం చేయలేదు. జపాన్ ఉప రక్షణ మంత్రి తకాషి కోయరి వెల్లడించిన వివరాల ప్రకారం.. 17 నిమిషాల వ్యవధిలో రెండు క్షిపణులను గుర్తించారు. వాటిలో మొదటిది సుమారు 220 కిలోమీటర్లు, రెండోది దాదాపు 910 కిలోమీటర్లు ప్రయాణించినట్లు అంచనా వేశారు. ఈ క్షిపణులు జపాన్ ప్రత్యేక ఆర్థిక మండలికి వెలుపల ఉన్న సముద్ర జలాల్లో పడినట్లు సమాచారం. ఈ ప్రయోగాల వల్ల విమానాలు, నౌకలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని జపాన్ అధికారి తెలిపారు. ఉత్తర కొరియా హైపర్‌సోనిక్ ఆయుధాన్ని పరీక్షించి ఉండవచ్చని జపాన్ వర్గాలు అనుమానిస్తున్నాయి. అయితే ఈ అంశంపై స్పష్టమైన నిర్ధారణ వెలువడలేదు. అణ్వాయుధాలను ప్రయోగించగల సామర్థ్యాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు ఉత్తర కొరియా చాలాకాలంగా ప్రయత్నిస్తోంది. తాజా క్షిపణి పరీక్షల నేపథ్యంలో ప్రాంతీయ భద్రత, కొరియా దేశాల మధ్య సంబంధాలపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

రైతుల కన్నా బీరు ఫ్యాక్టరీలే ముఖ్యమా?

మొదటి తరువాయి

మొదలయ్యాయని ఆరోపించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ మద్యం కంపెనీలకు నీటిని కేటాయిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కోట్లాది మంది ప్రజలు, రైతుల అవసరాల కంటే బీరు ఫ్యాక్టరీలపైనే ప్రభుత్వానికి ఎక్కువ ప్రేమ ఉందని విమర్శించారు. పంటలకు నీరు అందించకుండా బీర్ల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వడంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై సమావేశం ఉందని చెబుతూ ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లారని పేర్కొంటూ.. రేవంత్‌రెడ్డికి రైతులు ముఖ్యమా, రాజకీయాలు ముఖ్యమా అని ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావంపై తొమ్మిది నెలలుగా హెచ్చరికలు వస్తున్నప్పటికీ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదని హరీశ్‌రావు ఆరోపించారు. నీటిని ముందుగానే ఎత్తిపోసి నిల్వ చేసుకోలేదని, విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇతర రాష్ట్రాల మాదిరిగా ముందస్తు కొనుగోలు ఒప్పందాలు చేసుకోలేదని విమర్శించారు. బొగ్గు నిల్వలు సమకూర్చుకోకపోవడం, విద్యుత్ కొనుగోళ్లపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే కోతలు ఏర్పడ్డాయని అన్నారు. రాష్ట్రంలో ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని, దీంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రకృతి కారణంగా వచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కరువు పరిస్థితులకు కారణమని ఆరోపించారు. తెలంగాణ నుంచి కృష్ణా, గోదావరి నదులు ప్రవహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి నీటిని వదిలిపెడుతుంటే, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పట్టిసీమ ద్వారా 500 టీఎంసీల నీటిని ఎత్తిపోశానని చంద్రబాబు సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లిస్తున్నారా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. సింగూరు ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తామనే పేరుతో 29 టీఎంసీల నీటిని ఖాళీ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. నీటి నిర్వహణ, విద్యుత్ సరఫరా, రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇవన్నీ బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు చేసిన ఆరోపణలు కాగా, వీటిపై ప్రభుత్వం స్పందించాల్సి ఉంది.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

కుమ్మర బిడ్డకు అరుదైన గుర్తింపు..

- సేవా రంగంలో ఆమంచి రాజలింగానికి ఘన గౌరవం!

- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా లిమేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నిక..

- ఆమంచి రాజలింగాన్ని ఘనంగా సత్కరించిన TRKS నాయకులు

నల్లగొండ, అక్టోబర్ 12 (వార్తా సంధ్య): తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగము నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాథారపు భిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ పట్టణంలోని ఆయన కార్యాలయంలో ఆమంచి రాజలింగమును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కుమ్మర సామాజిక వర్గ అభ్యున్నతికి, వృత్తిదారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న ఆమంచి రాజలింగము ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఆయనకు లభించిన ఈ గుర్తింపు వ్యక్తిగతంగా ఆయనకు మాత్రమే కాకుండా, మొత్తం కుమ్మర సామాజిక వర్గానికి గర్వకారణమని పేర్కొన్నారు. సమాజ సేవలో తనదైన ముద్ర వేస్తూ, అవసరమైన వారికి అండగా నిలిచే నాయకులకు ఇలాంటి బాధ్యతలు దక్కడం ఎంతో అభినందనీయమని నాయకులు అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఆమంచి రాజలింగము కృషి చేయాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు కుమ్మర కులస్తుల సంక్షేమం, వృత్తిదారుల అభివృద్ధి కోసం ఆయన మరింత ముందుకు సాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమంచి రాజలింగము మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం కల్పించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజ సేవకు తన వంతు కృషి చేస్తానని, కుమ్మర సామాజిక వర్గ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధరి వెంకటేశ్వర్లు, నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షుడు నిమ్మనగోటి శ్యాంప్రసాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎలిజాల వెంకన్న, మీడియా విభాగం నల్గొండ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ నాగరాజు , యువత విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి, జిల్లా కమిటీ సభ్యులు చిట్టిమళ్ళ దశరథ, బొడ్డుపల్లి రమేష్, ఆమంచి వెంకటేశ్వర్లు, ఆమంచి శ్రీనివాస్, కట్టంగూరు మండల కన్వీనర్ నిమ్మనగోటి సత్తయ్య, కుమ్మర సంఘం నాయకులు గంగాధరి రమణయ్య, నిమ్మనగోటి వెంకన్న, ఏరుకొండ గణేష్ తదితరులు పాల్గొని ఆమంచి రాజలింగముకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మహిళల ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరం

దుబ్బాక ప్రతినిధి (వార్తసంధ్య)అక్టోబర్ 12: మహిళలు, బాలికలు ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవడం ఎంతో అవసరమని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు, కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ అన్నారు. కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాదని, శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఏకాగ్రతను పెంపొందిస్తుందని తెలిపారు. సోమవారం దుబ్బాక పట్టణంలోని సిద్ధార్థ కాన్సెప్ట్ స్కూల్‌లో యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ పరిశీలించారు. సిద్దిపేట, దుబ్బాక ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్‌లు, సర్టిఫికెట్లు అందజేశారు. పర్పుల్ బెల్ట్‌లో విశ్రుద్, బ్లూ బెల్ట్‌లో రిషి అఖిల్, టీ. సాత్విక్, గ్రీన్ బెల్ట్‌లో క్రిష్, పి. సాత్విక్, ఆరెంజ్ బెల్ట్‌లో శిల్పిత, రిషిత, యెల్లో బెల్ట్‌లో భవిష్య, నక్షనిహానిష్ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పిల్లలకు కరాటే శిక్షణ ఇవ్వడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, సమయపాలనతో పాటు శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ముఖ్యంగా మహిళలు, బాలికలు ఆత్మరక్షణ శిక్షణ పొందడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను క్రీడలు, ఆత్మరక్షణ శిక్షణ వైపు ప్రోత్సహించాలని కోరారు. బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపడంతో పాటు కరాటేపై మరింత ఆసక్తిని పెంచాయని నిర్వాహకులు తెలిపారు.

అసెంబ్లీ ప్రాంగణంలో అంబరాన్ని తాకిన బతుకమ్మ సంబరాలు

-బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడిన మహిళలు

-పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 12

బతుకమ్మ కేవలం పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ప్రకృతిని ఆరాధించే గొప్ప సంస్కృతికి ప్రతీక అని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శమని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో సోమవారం రోజు సాయంత్రం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ సంబరాల్లో శాసనసభ సభాపతిగడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొని ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు. బంతి, చామంతి, గునుగు, తంగేడు పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి, మహిళా ఉద్యోగులు, సిబ్బంది చుట్టూ చేరి "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో" అంటూ పాటలు పాడుతూ ఆడి పాడారు. మహిళలంతా బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ భక్తిశ్రద్ధలతో పాటలు పాడారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయత, ఉత్సాహం మధ్య సాగిన ఈ వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం సోమవారం సాయంత్రం రంగురంగుల పూలతో, ఆడపడుచుల ఆనంద కోలాహలంతో కళకళలాడింది. బతుకమ్మ వేడుకల్లో శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసనసభ సెక్రెటరీ ఆర్. తిరుపతి , శాసనసభ, శాసన మండలి ఉన్నతాధికారులు, మహిళా ఉద్యోగులు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాయత్రీ నగర్ భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ సమస్యపై బండి రమేష్ సమీక్ష

వార్త సంధ్య కూకట్‌పల్లి : గాయత్రీ నగర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 1007లో ఉన్న భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ భూ సమస్యను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ గారు పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక నాయకులను అడిగి భూ సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయన తెలుసుకున్నారు. అనంతరం సమస్య మూల కారణాలపై నాయకులతో సమగ్రంగా చర్చించి, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సమీక్షించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, న్యాయం జరిగేలా సమస్య పరిష్కారానికి సంబంధించిన అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం బండి రమేష్ గారు మాట్లాడుతూ... "స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది. బాధితులు తమ సమస్యలను నా దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి నా వంతు శక్త్యనుసారంగా కృషి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, గాయత్రీ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, రాఘవేంద్రరావు, కనకయ్య, విట్టల్ రెడ్డి, ఇంద్ర సింగ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శారదా పీఠంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు.. ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వార్తా సంధ్య)

కామారెడ్డిలోని శ్రీ శారదా పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదానంలో సుమారు 300 మంది స్వాములతో పాటు 700 మంది సివిల్ స్వాములు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అన్నదాన సేవలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏనుగుల పెంటయ్య, కార్యదర్శి గరిపల్లి శ్రీధర్ పర్యవేక్షిస్తూ విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

మృతిచెందిన వార్డు సభ్యుడి కుటుంబానికి వార్డు మెంబర్స్ ఫోరం అండ

బాధిత కుటుంబానికి రూ.7 వేల ఆర్థిక సహాయం అందజేత

సిద్దిపేట ప్రతినిధి (వార్తసంధ్య)అక్టోబర్ 12: సిద్దిపేట జిల్లా ఇరుకోడు గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు కత్తి శ్రీనివాస్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం నాయకులు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, మనోధైర్యం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి మహేష్, సిద్దిపేట జిల్లా వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షులు ముక్క అనిల్ ఆధ్వర్యంలో నాయకులు శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఫోరం తరఫున బాధిత కుటుంబానికి రూ.7,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వార్డు సభ్యులు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కుటుంబాలు ఆపదలో ఉన్నప్పుడు అండగా నిలవడం ఫోరం బాధ్యతగా భావిస్తుందని నాయకులు తెలిపారు. వార్డు సభ్యులకు, వారి కుటుంబాలకు ఎలాంటి కష్టకాలం ఎదురైనా తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్స్ ఫోరం లీగల్ టీం సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దె రాజు, జిల్లా ముఖ్య నాయకులు మేకల నవీన్, అనరాసి నాగరాజు, సందీప్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో నూతన దుకాణాలు, వసతి గృహం ప్రారంభం

వార్త సంధ్య కూకట్‌పల్లి : శంషిగూడ మరియు హైదర్ నగర్ డివిజన్ల పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాలను, సిబ్బంది వసతి గృహాన్ని పిఎసి చైర్మన్, శాసనసభ్యులు శ్రీ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆర్కపూడి గాంధీ మాట్లాడుతూ... కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణాలు, సిబ్బంది వసతి గృహాన్ని నేటి నుంచి అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రాంగణంలో పనిచేసే సిబ్బందికి వసతి సదుపాయం కల్పించడం అభినందనీయమైన విషయమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యవర్గ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జేఎన్టీయూహెచ్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

– వందలాదిగా హాజరైన విద్యార్థినులు

వార్త సంధ్య కూకట్‌పల్లి: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం సైన్స్ బ్లాక్ వద్ద 'స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం' ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. కె పి హెచ్ బి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ కొబ్బరికాయ కొట్టి ఈ వేడుకలను ప్రారంభించారు. భక్తిశ్రద్ధలతో, సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకురాలు లక్ష్మి మాట్లాడుతూ --- పూలను పూజించే విశిష్ట సంస్కృతి బతుకమ్మ పండుగ సొంతమని అన్నారు. మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా, గౌరమ్మ, దుర్గమ్మల ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకుని సమాజంలోని రుగ్మతలపై పోరాడాలని పిలుపునిచ్చారు. అంతరిక్ష పరిశోధనల నుండి దేశ పునర్నిర్మాణం వరకు అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కె పి హెచ్ బి ఎస్సై శశిధర్ తో పాటు వందలాది మంది విద్యార్థినులు---సంగెం సిరి, ప్రతిభ, యశ్విత, శ్రావ్య, హర్షిత, భావన, అక్షయ, అక్షర, శిల్ప, మనస్విత, ప్రసన్న, అఖిల, చందన తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

కామారెడ్డిలో వృద్ధురాలి హత్య, దోపిడీ కేసు ఛేదించిన పోలీసులు

పనిమనిషి, ఆమె భర్త అరెస్ట్.. రూ.లక్షల విలువైన 8 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వార్తా సంధ్య) । అక్టోబర్ 12
కామారెడ్డి పట్టణంలోని ముష్రీబ్‌బాగ్‌లో వృద్ధురాలు చిట్మల్ అనసూయ (66) హత్య, బంగారు ఆభరణాల దోపిడీ కేసును పట్టణ పోలీసులు ఛేదించారు. ఈ కేసులో అనసూయ ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న బోసు రజిత, ఆమె భర్త బోసు నర్సింగ్‌ను అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు 8 తులాల బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 29న అనసూయ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో రజిత తన భర్త నర్సింగ్‌తో కలిసి ఇంట్లోకి ప్రవేశించింది. విద్యుత్ సరఫరా నిలిపివేసి, అనసూయను తువ్వాలుతో గొంతు బిగించి హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం ఆమె ధరించిన బంగారు పుస్తెల తాడు, రెండు ఉంగరాలు, చెవి ఆభరణాలను దోచుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

గతంలోనూ చోరీ చేసినట్లు వెల్లడి

విచారణలో రజిత గతంలో కామారెడ్డిలోని మరో ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న సమయంలోనూ బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు వెల్లడైందని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎస్. మధుసూదన్ పర్యవేక్షణలో పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. నరహరి ఆధ్వర్యంలోని బృందం ఈ కేసును దర్యాప్తు చేసి నిందితులను గుర్తించింది. నిందితులను రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు. కసు ఛేదనలో కీలకంగా వ్యవహరించిన ఇన్‌స్పెక్టర్ బి. నరహరి, ఏఎస్ఐ రంగారావు, కానిస్టేబుళ్లు రామస్వామి, రాజు నాయక్, సంపత్‌లను ఎస్పీ అభినందించారు.

చీకోడ్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లు

-పెద్దచీకోడ్ పెద్ద చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు..

- పండుగను విజయవంతం చేయాలని నిర్వాహకుల పిలుపు

దుబ్బాక ప్రతినిధి (వార్తసంధ్య)అక్టోబర్ 12
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దచీకోడ్ గ్రామంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామంలో నిర్వహించనున్న పెద్ద బతుకమ్మ వేడుకల కోసం పెద్ద చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈ ఏర్పాట్లను గ్రామ సర్పంచ్ కోమిరె నరేష్, వార్డు సభ్యులు మహమ్మద్ షరీఫ్, కనకణాల రాజు పరిశీలించారు. వేడుకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పున్న శివశంకర్, నాందిరి కనకరాజు, కాసారం కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొని ఏర్పాట్లలో తమ సహకారం అందిస్తున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను గ్రామ ప్రజలందరూ ఐక్యంగా జరుపుకోవాలని, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

పెద్దచీకోడ్‌లో గాయత్రి దేవిగా అమ్మవారి అలంకరణ

దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో రెండో రోజు నవరాత్రి ఉత్సవాలు

దుబ్బాక ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 12
:సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దచీకోడ్ గ్రామంలో దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు శ్రీ గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అర్చనలు నిర్వహించారు. గ్రామస్థులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భక్తులు ప్రార్థించారు. దేవి ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. నవరాత్రి ఉత్సవాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

మొల్లమాంబ విగ్రహ ప్రతిష్ఠకు కౌన్సిల్ తీర్మానం..

- ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషికి జిల్లా కుమ్మరి సంఘం నాయకుల కృతజ్ఞతలు..

-జిల్లా కుమ్మర కమిటీ అధ్యక్షులు సూగురు రాములు ఆధ్వర్యంలోఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం..

-కుమ్మర్లకు మట్టి కష్టాలు తీర్చేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవ చూపాలి...

-మట్టి లభించే కుంటలు, చెరువుల గుర్తించి,ఉచితమట్టి రవాణాకు సౌకర్యాలు కల్పించాలి..

-కులవృత్తి నైపుణ్యం కొరకు ప్రత్యేక (క్లస్టర్) శిక్షణ కేంద్రం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి....

వార్త సంధ్య :వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 12: తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షులు నడికుడి జయంతి రావు,ప్రధాన కార్యదర్శి దయానంద్.వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం. పిలుపుమేరకు.వనపర్తి జిల్లా మాతృ సంఘం అధ్యక్షులు సుగురు రాములు.ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు.గౌరవ సలహాదారులు స్టిరింగ్ కమిటీ నరసింహ,బుద్ధారం నరసింహ, బొడ్డుపల్లి వెంకటేష్, యువజన అధ్యక్షుడు రామకృష్ణ. ప్రధాన కార్యదర్శి,సూర్యవంశం రాముడు.ఆధ్వర్యంలో కుమ్మరుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించే దిశగా ఆతుకూరి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్టకు సంబంధించి ఎమ్మెల్యే మెఘారెడ్డి చొరవతొ వనపర్తి మున్సిపల్ 33 మంది కౌన్సిల్‌లో తీర్మానం చేయించడం పట్ల వనపర్తి కుమ్మర సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు,ప్రత్యేక చొరవ చూపిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి శాలువాతో ఘనంగా సన్మానం చేసి,జిల్లా కుమ్మరి సంఘం నాయకులుఅభినందనలు తెలిపారు.వనపర్తి జిల్లాలో తరతరాలుగా కుమ్మరి వృత్తిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబాల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవ,చూపాలని కుమ్మరి వృత్తికి ప్రధాన ఆధారమైన మట్టి లభ్యత రోజురోజుకూ కష్టతరంగా మారడంతో,మట్టి లభించే కుంటలు,చెరువుల నుంచి కుమ్మరులకు ఉచితంగా మట్టి పొందే అవకాశం కల్పించాలని, అలాగే మట్టిని తమ గ్రామాలకు, పని ప్రదేశాలకు తరలించేందుకు రవాణా సౌకర్యం కల్పించాలని కుమ్మరి సంఘం నాయకులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కుమ్మర్లకు మట్టి కష్టాలుతీర్చేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ చూపాలి..కుమ్మర్ల వినతిపై స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి,వనపర్తి పట్టణ పరిధితో పాటు,వనపర్తి మండల పరిధిలో మట్టి లభించే కుంటలు,చెరువులను గుర్తించి, కుమ్మరులకు అవసరమైన మట్టి ఉచితంగా లభించేలా సంబంధిత అధికారుల ద్వారా తగిన సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే మెఘారెడ్డి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కుమ్మరి వృత్తి వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎమ్మెల్యే మేఘారెడ్డి చూపుతున్న చొరవ మరువలేనిదని వనపర్తి కుమ్మరి సంఘం నాయకులు ఆశ బావ వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కోశాధికారి సూర్యవంశం శ్రీనివాసులు. రాజకీయ విభాగం అధ్యక్షుడు రఘు వర్ధన్. రవికుమార్ 15 మండల అధ్యక్షులు.యూత్ అధ్యక్షులు కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం పౌరుల హక్కు

-ప్రభుత్వ వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 12.
సమాచార హక్కు చట్టం-2005 ఇరవై ఒకటవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్ లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని చెప్పారు. పాలనలో పారదర్శకతకు ఈ చట్టం దోహదపడుతుందని చెప్పారు. ప్రజల సొమ్ము ప్రజల కోసమే అని తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి భయపడే పరిస్థితి కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండే పరిస్థితి ఏర్పడాలన్నారు. 2005 అక్టోబర్ 12వ తేదీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ముఖ్యమైన సమాచార హక్కు చట్టం అమలు లోకి వచ్చిన రోజు అని వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శాసన మండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవహారాల్లో పారదర్శకతను పెంచడం, అధికారుల్లో జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం ముఖ ఉద్దేశ్యంతో సమాచార హక్కు చట్టం తెచ్చారని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే పౌరుడి గొంతుకు విలువ ఉండడం అని చెప్పారు. భారత రాజ్యాంగం మనకు ప్రజాస్వామ్య వ్యవస్థను అందించిందని, దానిని మరింత అర్థవంతంగా మార్చుకోవడానికి సమాచార హక్కు చట్టం శక్తి వంతమైన మార్గం అని వివరించారు. ఈ సందర్భంగా డా.కేశవులు ముదిరాజ్ సమాచార హక్కు కోసం చేస్తున్న కృషినీ అభినందించారు. ఆయనకు సరైన గుర్తింపు ఇవ్వాలన్నారు. కమిషనర్ పోస్టులు కేశవులు ఇలాంటి వ్యక్తులకు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ
సమాచార హక్కు చట్టం అంటే ప్రభుత్వ ప్రజా అధికార వ్యవస్థల వద్ద ఉన్న సమాచారాన్ని చట్ట ప్రకారం పొందే హక్కు అని తెలిపారు. సమాచార హక్కు చట్టం అనేది అధికారులను ఇబ్బంది పెట్టే ఆయుధం కాదని, ప్రజా వ్యవస్థలను బాధ్యతాయుతంగా పనిచేయించే ప్రజాస్వామ్య సాధనం అని వివరించారు. మన ఉద్దేశం ప్రజా ప్రయోజనానికి అనుగుణంగా ఉండాలనీ, మనకు వచ్చిన సమాచారాన్ని బాధ్యతతో ఉపయోగించాలనీ వివరించారు. ప్రతి పౌరుడు సమాచార హక్కును తెలుసుకోవాలనీ సూచించారు.
ప్రతి విద్యార్థి ఈ చట్టం గురించి చదవాలన్నారు. సమాచార హక్కు చట్టం పై, ఓటర్ చైతన్యం పై డాక్టర్.కేశవులు ముదిరాజ్ చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్ లు మాట్లాడుతూ ప్రభుత్వాలు పదవుల్లో బీసీ లకు అన్యాయం చేస్తున్నాయని చెప్పారు. సమాచార హక్కు చట్టం పై ఎన్నో సంవత్సరాలు గా ప్రజలను చైతన్యం చేస్తున్న డా.కేశవులు ముదిరాజ్ ను ప్రభుత్వ గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఆయనకు కమిషనర్ పోస్టులో గానీ, ఏంఎల్సీ గా గానీ అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ వెబ్ సైట్ ను శాసన మండలి డిప్యూటీ స్పీకర్ డా.బండ ప్రకాష్ ఆవిష్కరించారు. సమాచార హక్కు చట్టం పుస్తకాలను విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గ్రంధి భవానీ ప్రసాద్ ఆవిష్కరించారు. సమాచార హక్కు చట్టం కరపత్రాలను విశ్రాంత ఐఏఎస్ బీ.లక్ష్మి కాంతం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు వంగ శ్రీనివాస్ గౌడ్ కవిత బృందం ఆర్కెస్ట్రా కార్యక్రమాలు డప్పుల బృందాలు , జానపద నృత్యాలు ఆట, పాటల తో ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ నాయకులు గాడిపల్లి మధు, పాల్గొని శివాజీగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, మేకల శ్రీహరి, నరసింహ , మధుకర్, జితేందర్, రాజేష్, సోనారాణి, తండ కుమారస్వామి, పుట్ట విజయ్ కుమార్, మెట్టు మధు, కల్వల హరికృష్ణ, కాసుల అజయ్ కుమార్, కారింగు వెంకన్న, పేరిక చందు, వివిధ రాష్ట్రాల , జిల్లాల కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.
అవినీతిని అరికట్టడానికి ప్రజల చైతన్యం అవసరం అని సూచించారు. ప్రజల చైతన్యానికి సమాచారం అవసరం అని, సమాచారాన్ని బాధ్యతతో వినియోగించడానికి చట్టంపై అవగాహన అవసరం అని తెలిపారు. ప్రజాస్వామ్యం అనేది కేవలం పార్లమెంటులోనో, శాసనసభలోనో ఉండేది కాదనీ, మన వ్యవస్థలో ఉంటుందన్నారు.
సమాచార హక్కు అనేది ప్రజల చేతిలో ఉన్న ఒక ప్రజాస్వామ్య సాధనం. సమాచారం కోసం అడిగే పౌరుడిని గౌరవించే సమాజం కావాలి. నిజాయితీగా పనిచేసే అధికారులను గౌరవించే సంస్కృతి రావాలి. తప్పు జరిగినప్పుడు ఆధారాలతో ప్రశ్నించే ధైర్యం కావాలి. తప్పును సరిదిద్దుకునే వ్యవస్థలు కావాలి అని చెప్పారు.
ప్రజల సొమ్ముకు లెక్క చెప్పే వ్యవస్థ రావాలని, ప్రజల హక్కులను గౌరవించే సమాజం కావాలన్నారు. దీని కోసం మనమందరం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ వెబ్ సైట్ ను ప్రారంభించారు. డీన్ తో పాటు సమాచార హక్కు చట్టంపై రూపొందించిన పుస్తకాలను, కరపత్రం ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ నాయకులు గాడిపల్లి మధు, పాల్గొని శివాజీగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణ, మేకల శ్రీహరి, నరసింహ , మధుకర్, జితేందర్, రాజేష్, సోనారాణి, తండ కుమారస్వామి, పుట్ట విజయ్ కుమార్, మెట్టు మధు, కల్వల హరికృష్ణ, కాసుల అజయ్ కుమార్, కారింగు వెంకన్న, పేరిక చందు, వివిధ రాష్ట్రాల , జిల్లాల కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

ప్రజల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకే ఉంది!

- పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టం: డీజీపీ సీవీ ఆనంద్

- తెలంగాణ పోలీస్ అకాడమీలో 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

- నైతిక విలువలు, నాయకత్వ లక్షణాలు, సాంకేతిక పరిజ్ఞానంపై దిశానిర్దేశం

- మారుతున్న నేరాలకు అనుగుణంగా పోలీసింగ్‌లో మార్పులు రావాలి

- విధుల్లో ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి

హైదరాబాద్, అక్టోబర్ 12 (వార్త సంధ్య):లిలి
ప్రజల కన్నీళ్లు తుడిచి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచి, వారి ప్రాణాలను కాపాడే అరుదైన అవకాశం పోలీసులకు మాత్రమే ఉంటుందని తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. పోలీసు యూనిఫాం ధరించడం గొప్ప అదృష్టమని, ఆ గౌరవాన్ని నిలబెట్టుకునేలా ప్రతి అధికారి నిజాయతీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. కుల, మత, రాజకీయ రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవలందించాలని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా డీజీపీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో నాలుగు కోట్ల జనాభాలో సుమారు 90 వేల మందికి మాత్రమే పోలీసు యూనిఫాం ధరించే అవకాశం లభిస్తోందని, ఇది మొత్తం జనాభాలో దాదాపు 0.3 శాతమని వివరించారు. ప్రతిరోజూ కనీసం 50 మంది బాధితుల కన్నీళ్లు తుడిచే అవకాశం పోలీసులకు ఉంటుందని పేర్కొన్నారు. 2014 తర్వాత పూర్తిస్థాయి శిక్షణను ముగించుకుని విధుల్లోకి అడుగుపెడుతున్న తొలి డీఎస్పీ బ్యాచ్ కావడంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేకత ఉందన్నారు. 44 వారాలపాటు చట్టాలు, దర్యాప్తు విధానాలు, శారీరక దారుఢ్యం, క్రీడలు, ఇతర అంశాల్లో శిక్షణ పొందిన అధికారులను అభినందించారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారిని ప్రశంసిస్తూ, అకాడమీ అధికారులు, అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. కొన్ని కారణాల వల్ల ముఖ్యమంత్రి పాసింగ్ అవుట్ పరేడ్‌కు హాజరు కాలేకపోతున్నట్లు తెలిపారని డీజీపీ పేర్కొన్నారు.

30 ఏళ్ల వృత్తి జీవితానికి పునాది

పాసింగ్ అవుట్ పరేడ్ సందర్భంగా చేసే ప్రమాణం అధికారుల 30 నుంచి 35 ఏళ్ల వృత్తి జీవితానికి మార్గదర్శకంగా నిలవాలని డీజీపీ సీవీ ఆనంద్ సూచించారు. రాజ్యాంగం పట్ల నిబద్ధతతో, ప్రజలకు నిజాయతీగా, రాగద్వేషాలకు అతీతంగా విధులు నిర్వహిస్తామని చేసిన ప్రమాణాన్ని ఎప్పటికీ మర్చిపోవద్దన్నారు. అకాడమీలో శిక్షణ పూర్తయిన తర్వాత మరో 46 వారాలపాటు క్షేత్రస్థాయి శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ సమయంలోనూ అదే క్రమశిక్షణ, శ్రద్ధ, నిజాయతీతో వ్యవహరించాలని సూచించారు. తన 35 ఏళ్ల పోలీసు వృత్తి జీవితంలో నేర్చుకున్న అనుభవాలను గతంలో డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో వివరించినట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయడంలో నాయకత్వ లక్షణాల ప్రాధాన్యాన్ని మరోసారి గుర్తుచేశారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

పోలీసు అధికారులు కేవలం విధులు నిర్వహించేవారిగా కాకుండా సమర్థవంతమైన నాయకులుగా ఎదగాలని డీజీపీ సూచించారు. ధైర్యం, దార్శనికత, నైతిక విలువలు, నిష్పాక్షికత, బృంద స్ఫూర్తి, సంభాషణ నైపుణ్యాలు, కష్టపడే తత్వం, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలు, వినయం వంటి పది లక్షణాలను ప్రతి అధికారి అలవర్చుకోవాలని అన్నారు. అధికారులకు నాయకత్వ బాధ్యతలు అప్పగించినప్పుడు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని, సమయస్ఫూర్తితో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ నైతిక విలువలను విస్మరించరాదని, అధికారాన్ని ప్రజల ప్రయోజనాల కోసమే వినియోగించాలని స్పష్టం చేశారు.

నేరాల తీరు మారింది.. పోలీసింగ్ మారాలి

తాము పోలీసు యూనిఫాం ధరించిన సమయంలో నక్సలిజం ప్రధాన సవాలుగా ఉండేదని, దాన్ని పోలీసులు సమర్థంగా ఎదుర్కొన్నారని డీజీపీ గుర్తుచేశారు. ప్రస్తుతం సైబర్ నేరాలు, వ్యవస్థీకృత నేరాలు, ఆర్థిక మోసాలు, రోడ్డు భద్రత వంటి కొత్త సవాళ్లు పోలీసుల ముందున్నాయని వివరించారు. మారుతున్న నేరాల స్వభావానికి అనుగుణంగా పోలీసింగ్ విధానాల్లోనూ మార్పులు రావాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోలీసు శాఖలో సంస్థాగత మార్పులు చేపట్టినట్లు తెలిపారు. గ్రేహౌండ్స్ తదితర విభాగాల పునర్వ్యవస్థీకరణతోపాటు ఈగల్ ఫోర్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీ ఫాస్ట్, టీజీ స్పార్క్ వంటి విభాగాలను బలోపేతం చేసి కొత్త తరహా నేరాలను ఎదుర్కొనేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు కూడా ఈ మార్పులకు అనుగుణంగా తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు.

ఫిట్‌నెస్, స్మార్ట్‌నెస్ తప్పనిసరి

పోలీసు శాఖలో శారీరక దారుఢ్యం, చురుకుదనం, వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతో ముఖ్యమని డీజీపీ అన్నారు. యూనిఫాం ధరించిన తొలిరోజు ఉన్న ఉత్సాహం, క్రమశిక్షణ, ఫిట్‌నెస్ ఉద్యోగ విరమణ చేసే వరకు కొనసాగాలని ఆకాంక్షించారు. పోలీసు పాసింగ్ అవుట్ పరేడ్‌లో బెల్టుపై ఉన్న రంధ్రం 30 ఏళ్ల సర్వీసు పూర్తయ్యే వరకు, ఉద్యోగ విరమణ చేసేంతవరకు అలాగే ఉండాలని ఆయన చమత్కారంగా సూచించారు. శారీరక దారుఢ్యాన్ని కాపాడుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మెరుగైన సేవలందించాలని డీఎస్పీలకు పిలుపునిచ్చారు.

112 మంది డీఎస్పీల బ్యాచ్‌కు ప్రత్యేకత

తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ మాట్లాడుతూ.. 112 సంఖ్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందన్నారు. ప్రజల అత్యవసర సేవల కోసం పోలీసు వ్యవస్థలో 112 సేవలు అందుబాటులో ఉండగా, అదే సంఖ్యలో 112 మంది డీఎస్పీలు ప్రజాసేవలోకి అడుగుపెట్టడం విశేషమని పేర్కొన్నారు. ఈ బ్యాచ్‌లో 74 మంది పురుషులు, 38 మంది మహిళలు ఉన్నారు. మల్టీజోన్-1 నుంచి 51 మంది, మల్టీజోన్-2 నుంచి 61 మంది శిక్షణ పొందారు. విద్యార్హతల పరంగా 79 మంది డిగ్రీ పట్టభద్రులు, 31 మంది పీజీ పూర్తి చేసినవారు ఉన్నారు. మరో ఇద్దరిలో ఒకరు ఎంబీబీఎస్, మరొకరు బీడీఎస్ పట్టాలు పొందారు. ఈ బ్యాచ్‌లో గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 45 మంది, కేంద్ర ప్రభుత్వంలో పనిచేసినవారు 12 మంది కాగా, కొత్తగా ఉద్యోగ జీవితంలోకి అడుగుపెడుతున్నవారు 55 మంది ఉన్నారు. గతంలో పోలీసు శాఖలో ఎస్ఐలుగా పనిచేసిన నలుగురు ప్రస్తుతం డీఎస్పీలుగా ఎంపికయ్యారు. శిక్షణ పొందుతూనే 2026లో యూపీఎస్సీ పరీక్షల్లో జి. సృజన 55వ ర్యాంకు, డి. ప్రవీణ్‌కుమార్ 795వ ర్యాంకు సాధించడం విశేషమని అకాడమీ డైరెక్టర్ తెలిపారు. ఆరు వారాల ఫౌండేషన్ శిక్షణను డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో అందించినట్లు చెప్పారు. అకాడమీ నినాదమైన నాలెడ్జ్, స్కిల్, ఆటిట్యూడ్ ఆధారంగా శిక్షణ ఇచ్చామని వివరించారు. మేడారం జాతర, వినాయక చవితి తదితర ప్రధాన కార్యక్రమాల్లో విధులు నిర్వహించే అవకాశం కల్పించి క్షేత్రస్థాయి అనుభవాన్ని అందించామని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో, ఈగల్ వంటి విభాగాల పనితీరుపై కూడా శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పోలీసుల పనితీరును బట్టే ప్రజలు వారిని అంచనా వేస్తారని, ప్రజలకు న్యాయం చేయడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమని స్పష్టం చేశారు.

నేహా అగర్వాల్‌కు సీఎం రివాల్వర్

శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నేహా అగర్వాల్ ముఖ్యమంత్రి రివాల్వర్‌తో పాటు మరో మూడు పురస్కారాలను అందుకున్నారు. బెస్ట్ ఆల్‌రౌండ్ పెర్ఫార్మెన్స్‌కు సీఎం రివాల్వర్, రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకం, కోన రామచంద్రారెడ్డి స్మారక బంగారు పతకం, ఇండోర్ సబ్జెక్టుల్లో ప్రతిభకు హోంమంత్రి బేటన్ ఆమెకు లభించాయి. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి బంగారు పతకంతోపాటు రూ.5,000 నగదు బహుమతిని కూడా అందుకున్నారు. ఇతర విభాగాల్లో ప్రతిభ కనబరిచిన వారిలో ఔట్‌డోర్ సబ్జెక్టుల్లో ఎల్. శ్రీకాంత్ డీజీపీ ట్రోఫీని, ఫైరింగ్‌లో టి. జాకబ్ అభిషేక్ ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఫోరెన్సిక్ సైన్స్‌లో డి. చందన, క్రిమినాలజీలో చి. ఆది శేషు రెడ్డి ఎన్ఐసీఎఫ్ఎస్ పతకాలు సాధించారు. దర్యాప్తులో ఉత్తమ ప్రతిభకు ఆర్. సాయి కిరణ్ రెడ్డి డైరెక్టర్ పతకాన్ని అందుకున్నారు.

చట్టాల నుంచి సైబర్ నేరాల దర్యాప్తు వరకు

44 వారాల సంస్థాగత శిక్షణలో ఇండోర్, ఔట్‌డోర్ అంశాలను రెండు సెమిస్టర్లుగా విభజించారు. ఇండోర్ శిక్షణలో పోలీసు వ్యవస్థ, నేరశాస్త్రం, నేరాల నివారణ, మానవ హక్కులు, భారతీయ న్యాయ సంహిత, భారతీయ సాక్ష్య అధినియం, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, ఫోరెన్సిక్ సైన్స్, నాయకత్వం, నిర్వహణ వంటి అంశాలను బోధించారు. శారీరక నేరాలు, ఆస్తి సంబంధ నేరాలు, సైబర్ నేరాలు, ఆర్థిక మోసాల దర్యాప్తు విధానాలపై ప్రత్యేక శిక్షణ అందించారు. అంతర్గత భద్రత, శాంతిభద్రతల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఔట్‌డోర్ శిక్షణలో శారీరక వ్యాయామాలు, డ్రిల్, పరేడ్, ఆయుధ వినియోగం, కాల్పులు, ఫీల్డ్‌క్రాఫ్ట్, మ్యాప్ రీడింగ్, వ్యూహాత్మక విధానాలు, వీఐపీ భద్రత, పేలుడు పదార్థాలు, ఐఈడీల నిర్వహణ వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చారు. స్విమ్మింగ్, ప్రథమ చికిత్స, అంబులెన్స్ డ్రిల్, వాహనాల డ్రైవింగ్, విపత్తుల నిర్వహణ, అగ్నిమాపక చర్యలు, క్రీడలకు కూడా ప్రాధాన్యం కల్పించారు.పాసింగ్ అవుట్ పరేడ్‌లో సీనియర్ పోలీసు అధికారులు, పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులు, అకాడమీ సిబ్బంది, శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల కుటుంబ సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌నినోను సాకు చూపి రైతుల సమస్యల నుంచి తప్పించుకోలేరు

- కరెంటు కోతలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే

-బీఆర్ఎస్ నేత లక్ష్మీ నరసింహా రెడ్డి

ఆమనగల్లు , అక్టోబర్ 12 (వార్త సంధ్య):
ఎల్‌నినో సహజ వాతావరణ పరిణామమైనప్పటికీ, దాని ప్రభావంతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు లక్ష్మీ నరసింహా రెడ్డి అన్నారు. సోమవారం ఆమనగల్లు మండల కేంద్రంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్‌నినో అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టి విమర్శలు చేయడం మానుకుని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించాలని కాంగ్రెస్ నాయకులను డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు రైతులను అప్రమత్తం చేయడంతోపాటు, సాగునీటి సరఫరా, జలాశయాల్లో నీటి నిర్వహణ, వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, సన్న వడ్ల బోనస్ పథకాల ప్రయోజనాలు అర్హులైన రైతులందరికీ అందాయో లేదో వెల్లడించాలని, ఈ పథకాల అమలుపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై విమర్శలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీల అమలు గురించి సమాధానం చెప్పాలని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ప్రయోజనం చేకూర్చిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాన్ని విమర్శించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకోలేదన్నారు. పంట చేతికొచ్చే సమయంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతుంటే రైతులను ఆదుకోవాల్సింది పోయి, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి, సాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎల్‌నినోను బీఆర్ఎస్ సృష్టించలేదని, ప్రకృతి పరిణామాల ప్రభావాన్ని తగ్గించి రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, చుక్క నిరంజన్ గౌడ్, అనూ ష శ్రీశైలం, సైదులు గౌడ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ రమేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు కోట శ్రీనివాస్, వస్పుల సాయిలు, పార్టీ నాయకులు మీసాల వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

మహిళా విద్యార్థులకు న్యాయం చేయాలి..

-ఎంపీని సస్పెండ్ చేయాలి!

-తెలంగాణ చౌరస్తాలో బీజేపీ మహిళా మోర్చా నిరసన

మహబూబ్‌నగర్, అక్టోబర్ 12 , (వార్త సంధ్య):
జెఎన్ టియు మెడికల్ కాలేజీ మహిళా విద్యార్థులపై లైంగిక వేధింపుల ఘటనపై కమిటీ నిర్ధారణ నేపథ్యంలో సంబంధిత ఎంపీ డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజామ్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పాలమూరు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, సంబంధిత ఎంపీ దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాహితి రెడ్డి మాట్లాడుతూ మహిళా విద్యార్థులపై లైంగిక వేధింపుల ఘటనను తీవ్రంగా పరిగణించి, సంబంధిత ఎంపీపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళల గౌరవం, భద్రత విషయంలో రాజీ పడకూడదని, విద్యాసంస్థల్లో మహిళా విద్యార్థులకు రక్షణ కల్పించి బాధితులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. మహిళల హక్కులు, భద్రత పరిరక్షణ కోసం బీజేపీ మహిళా మోర్చా నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శులు స్వాతి, జ్యోతి, ఉపాధ్యక్షురాళ్లు లక్ష్మి రమేష్, ఉమా, నాయకురాళ్లు వెంకటేశ్వరమ్మ, లక్ష్మీ దేవమ్మ, సభిత, విజయలక్ష్మి, శోభారాణి, భాలీశ్వరి, కరుణశ్రీ పాల్గొన్నారు. అలాగే బీజేపీ సీనియర్ నాయకులు కృష్ణ వర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్న, జిల్లా కార్యదర్శి రాజేందర్ రెడ్డి, మీడియా ఇన్‌చార్జి సతీష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో భూవిస్తీర్ణం

లెక్కల్లో లోపాలు సవరించాలి!

- రైతుల ఎరువుల అర్హత తగ్గే ప్రమాదం
- మట్టపల్లి శ్రీనివాసరావు వినతిపై స్పందించిన కేంద్ర ఎరువుల శాఖ
- లోపాలను పరిశీలించి సరిచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

వరంగల్ ,అక్టోబర్ 12 , (వార్త సంధ్య):
ఎరువుల బుకింగ్ కోసం వినియోగిస్తున్న 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్' (ఎఫ్ఎఫ్ఎస్) యాప్‌లో భూవిస్తీర్ణం గణనకు సంబంధించిన లోపాలను తక్షణమే సవరించాలని వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన రైతు మట్టపల్లి శ్రీనివాసరావు కోరారు. తెలంగాణలో భూమి కొలతలకు ఉపయోగించే గుంటలను సెంట్లుగా మార్చే క్రమంలో తప్పుడు లెక్కలు నమోదవుతున్నాయని, దీంతో రైతుల సాగు విస్తీర్ణం వాస్తవానికి ఉన్నదానికంటే తక్కువగా చూపించే అవకాశం ఉందని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

గుంటలు.. సెంట్ల మార్పిడిలో తప్పిదాలా?

తెలంగాణలో భూమి కొలతల ప్రకారం ఒక ఎకరం 40 గుంటలకు లేదా 100 సెంట్లకు సమానం. అంటే ఒక గుంట 2.5 సెంట్లకు సమానం. ఈ మార్పిడి లెక్కల్లో పొరపాట్లు జరిగితే భూవిస్తీర్ణం తక్కువగా నమోదయ్యే ప్రమాదం ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉదాహరణకు, ఒక ఎకరం 20 గుంటల భూమిని సెంట్లలోకి మార్చినప్పుడు మొత్తం 150 సెంట్లుగా లెక్కించాలి. అయితే, యాప్‌లో 120 సెంట్లుగా నమోదైతే 30 సెంట్ల తేడా ఏర్పడుతుంది. ఇలాంటి గణనాపరమైన లోపాల వల్ల రైతుల భూమి విస్తీర్ణం సరిగ్గా నమోదు కాకపోవడమే కాకుండా, ఆ విస్తీర్ణం ఆధారంగా నిర్ణయించే ఎరువుల అర్హతపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు ఈ సమస్య కారణంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్ర ఎరువుల శాఖకు వినతి

ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో భూవిస్తీర్ణం లెక్కింపునకు సంబంధించిన సమస్యలను వివరిస్తూ భూ రికార్డులు, యాప్ వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అక్టోబర్ 4న కేంద్ర వ్యవసాయ, ఎరువుల శాఖలతో పాటు తెలంగాణ వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు మట్టపల్లి శ్రీనివాసరావు సమర్పించారు. ఈ వినతిపై స్పందించిన కేంద్ర ఎరువుల శాఖ అక్టోబర్ 6న తదుపరి చర్యల కోసం డీబీటీ విభాగానికి సూచనలు జారీ చేసింది. అలాగే, వినతిని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖలోని ఎఫ్ఎఫ్ఎస్ బృందానికి పంపించి, ఆ విషయాన్ని దరఖాస్తుదారునికి తెలియజేయాలని పేర్కొన్నట్లు శ్రీనివాసరావు వివరించారు.

కేంద్ర శాఖ స్పందనతో ఈ సమస్య సాంకేతిక పరిశీలనకు వెళ్లే అవకాశం ఏర్పడిందని ఆయన తెలిపారు. అయితే, యాప్‌లోని లోపాలు పూర్తిగా సవరించబడ్డాయా? రైతుల భూవిస్తీర్ణం లెక్కల్లో మార్పులు చేపట్టారా? అనే అంశాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి

రాష్ట్ర వ్యవసాయ, రెవెన్యూ శాఖలు కేంద్ర సాంకేతిక బృందంతో సమన్వయం చేసుకుని గుంటలను సెంట్లుగా మార్చే ప్రక్రియతో పాటు భూవిస్తీర్ణాల కూడికలో తలెత్తుతున్న లోపాలను సమగ్రంగా పరిశీలించి సవరించాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. యాప్‌లో నమోదైన భూవిస్తీర్ణం ఆధారంగా ఎరువుల అర్హత నిర్ణయించే విధానంలో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లు తేలితే, ప్రభావిత రైతుల అర్హతను తిరిగి లెక్కించాలని కోరారు. సాంకేతిక సమస్య పరిష్కారమయ్యే వరకు భూ రికార్డులను ధ్రువీకరించి రైతులకు అవసరమైన ఎరువులు అందేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులకు ఎరువుల సరఫరాలో డిజిటల్ వ్యవస్థలు ఉపయోగపడాలి తప్ప, లెక్కల్లో లోపాల కారణంగా అర్హులైన రైతులకు ఇబ్బందులు కలగకూడదని ఆయన పేర్కొన్నారు. సంబంధిత శాఖలు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి, భూవిస్తీర్ణం లెక్కల్లో పారదర్శకతను నిర్ధారించాలని మట్టపల్లి శ్రీనివాసరావు కోరారు.

పప్పుధాన్యాల్లో స్వయం సమృద్ధి దిశగా భారత్!

- రూ.11,440 కోట్లతో ఆరేళ్ల సమగ్ర కార్యాచరణ.. 2030--31 నాటికి 350 లక్షల టన్నుల ఉత్పత్తే లక్ష్యం!
- కందులు, మినుములు, మసూర్ పప్పుకు కొనుగోలు భరోసా.. రైతులకు అండగా కేంద్రం!
- విత్తనాల పంపిణీ నుంచి ప్రాసెసింగ్ వరకు ప్రత్యేక ప్రణాళిక.. దిగుమతుల తగ్గింపుపై దృష్టి!

వార్తసంధ్య -- ప్రత్యేక కథనం న్యూఢిల్లీ (వార్తసంధ్య): దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని గణనీయంగా పెంచి, దిగుమతులపై ఆధారపడే పరిస్థితిని తగ్గించడంతోపాటు రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మిషన్ ఫర్ ఆత్మనిర్భరత ఇన్ పల్సెస్' కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. 2025 అక్టోబర్ 11న ప్రారంభమైన ఈ మిషన్ తొలి ఏడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో, దేశీయ పప్పుధాన్యాల రంగాన్ని బలోపేతం చేసేందుకు రూపొందించిన దీర్ఘకాలిక కార్యాచరణపై చర్చ మొదలైంది. 2030--31 వరకు ఆరేళ్లపాటు అమలు చేయనున్న ఈ కార్యక్రమానికి కేంద్రం రూ.11,440 కోట్లను కేటాయించింది. విత్తనాల లభ్యత, సాగు విస్తీర్ణం, దిగుబడి పెంపు, పంట కొనుగోళ్లు, నిల్వలు, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి అంశాలను ఒకే ప్రణాళిక కిందకు తీసుకురావడం ఈ మిషన్ ప్రత్యేకత. దేశీయ అవసరాలకు సరిపడా పప్పుధాన్యాలను ఉత్పత్తి చేయడం, రైతులకు గిట్టుబాటు ధరలు అందించడం, వినియోగదారులకు పోషకాహారం అందుబాటులో ఉంచడం ఈ కార్యక్రమంలోని ప్రధాన లక్ష్యాలు. వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధిని సాధించాలంటే కేవలం సాగు విస్తీర్ణాన్ని పెంచడం సరిపోదు. నాణ్యమైన విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులు, నీటి సమర్థ వినియోగం, పంట నష్టాల నియంత్రణ, మార్కెట్ మద్దతు కూడా అవసరం. ఈ అంశాలన్నింటినీ సమన్వయం చేయడంపై కేంద్రం దృష్టి సారించింది.

పోషకాహార భద్రతలో పప్పుధాన్యాలదే కీలక పాత్ర

భారతీయుల రోజువారీ ఆహారంలో పప్పుధాన్యాలకు ప్రత్యేక స్థానం ఉంది. శాకాహారులకు ప్రోటీన్ అందించే ప్రధాన ఆహార వనరుల్లో పప్పులు ఒకటి. సాధారణంగా పప్పుధాన్యాల్లో 20 నుంచి 25 శాతం వరకు ప్రోటీన్లు ఉంటాయి. అందువల్ల ప్రజల పోషకాహార అవసరాలను తీర్చడంలో ఇవి కీలకంగా నిలుస్తాయి. గోధుమలు, బియ్యం వంటి ప్రధాన ఆహార ధాన్యాలతో పోలిస్తే ప్రోటీన్ అందించే విషయంలో పప్పుధాన్యాల ప్రాధాన్యం మరింత స్పష్టమవుతుంది. దేశంలో జనాభా పెరుగుదల, ఆహారపు అలవాట్లలో మార్పులు, పోషకాహారంపై అవగాహన పెరగడం వంటి పరిణామాలతో పప్పుధాన్యాలకు డిమాండ్ కొనసాగుతోంది. దేశీయ ఉత్పత్తి అవసరాలకు అనుగుణంగా పెరగకపోతే దిగుమతులపై ఆధారపడాల్సి వస్తుంది. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చవడమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లలో ధరల మార్పుల ప్రభావం దేశీయ వినియోగదారులు, రైతులపై పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో పప్పుధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం కేవలం వ్యవసాయ లక్ష్యమే కాదు. అది పోషకాహార భద్రత, రైతుల ఆర్థిక స్థిరత్వం, దేశ ఆర్థిక ప్రయోజనాలతో ముడిపడిన అంశం.

350 లక్షల టన్నుల ఉత్పత్తికి ప్రణాళిక

మిషన్ కింద 2030--31 నాటికి దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తిని 350 లక్షల టన్నులకు పెంచాలని కేంద్రం లక్ష్యంగా నిర్దేశించింది. అదే సమయంలో హెక్టారుకు సగటు దిగుబడిని 1,130 కిలోలకు చేర్చాలని ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న సాగు విస్తీర్ణానికి అదనంగా 35 లక్షల హెక్టార్లను పెంచి, మొత్తం విస్తీర్ణాన్ని 310 లక్షల హెక్టార్లకు చేర్చడం మరో లక్ష్యం. ఈ లక్ష్యాల సాధనకు కందులు, మినుములు, మసూర్ పప్పు వంటి పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నారు. రైతులకు మెరుగైన విత్తనాలు అందించడంతోపాటు అధిక దిగుబడినిచ్చే, వాతావరణ మార్పులను తట్టుకోగల రకాల సాగును ప్రోత్సహించనున్నారు. ఆరేళ్ల వ్యవధిలో 87.5 లక్షల ఉచిత విత్తన కిట్లు, 126 లక్షల క్వింటాళ్ల ధ్రువీకృత విత్తనాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంటే పంట మొలక శాతం, ఎదుగుదల, దిగుబడిపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే ఈ లక్ష్యాలు క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలవుతాయన్నదే కీలకం.

489 జిల్లాల్లో క్లస్టర్ విధానం

పప్పుధాన్యాల సాగును విస్తరించేందుకు దేశవ్యాప్తంగా 489 జిల్లాల్లో క్లస్టర్ ఆధారిత విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఒకే ప్రాంతంలో రైతులను సమూహాలుగా ఏర్పాటు చేసి, వారికి అవసరమైన విత్తనాలు, సాగు సలహాలు, సాంకేతిక పరిజ్ఞానం, పంటల నిర్వహణపై మార్గదర్శకాలు అందించడం ఈ విధానం ప్రధాన ఉద్దేశం. వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతం అస్థిరంగా మారడం, ఉష్ణోగ్రతలు పెరగడం, కొన్ని ప్రాంతాల్లో నీటి కొరత ఏర్పడటం వ్యవసాయానికి సవాళ్లుగా మారుతున్నాయి. ఈ పరిస్థితులను తట్టుకునే పంట రకాలను ప్రోత్సహించడం, నేల స్వభావానికి అనుగుణంగా సాగు పద్ధతులను సూచించడం ద్వారా ఉత్పత్తిని పెంచేందుకు ప్రయత్నించనున్నారు. సాగు దశలోనే కాకుండా పంట కోత అనంతరం జరిగే నష్టాలను తగ్గించడం కూడా మిషన్‌లో భాగంగా ఉంది. పప్పుధాన్యాలను నిల్వ చేయడం, శుభ్రపరచడం, నాణ్యతను వేరు చేయడం, మార్కెట్‌కు అనుగుణంగా ప్రాసెస్ చేయడం వంటి సదుపాయాలు రైతులకు అందుబాటులోకి వస్తే ఉత్పత్తికి అదనపు విలువ లభించే అవకాశం ఉంటుంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా 1,000 పప్పుధాన్యాల ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రూపొందించారు. తొలి దశలో 528 యూనిట్లను రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించారు. స్థానికంగా ప్రాసెసింగ్ సదుపాయాలు పెరిగితే రవాణా ఖర్చులు తగ్గడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది.

రైతులకు కొనుగోలు భరోసా ఎంత కీలకం?

పప్పుధాన్యాల సాగులో రైతులు ఎదుర్కొనే ప్రధాన సమస్యల్లో మార్కెట్ ధరల అనిశ్చితి ఒకటి. పంట చేతికొచ్చే సమయంలో ధరలు పడిపోతే సాగు ఖర్చులు కూడా తిరిగి రాని పరిస్థితులు ఏర్పడవచ్చు. ఈ సమస్యను తగ్గించేందుకు కందులు, మినుములు, మసూర్ పప్పు కొనుగోళ్లకు కేంద్రం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 2025--26 నుంచి 2028--29 వరకు ఈ పంటలను నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ ద్వారా పూర్తిగా కొనుగోలు చేసేందుకు అనుమతించినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. 2026--27కు సంబంధించి మినుములకు క్వింటాలుకు రూ.8,200, కందులకు రూ.8,450, మసూర్ పప్పుకు రూ.7,000 కనీస మద్దతు ధరలుగా నిర్ణయించారు. అయితే కనీస మద్దతు ధర ప్రకటించడం ఒక్కటే రైతుకు పూర్తి భరోసా కల్పించదు. పంట కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభం కావడం, రైతుల నమోదు ప్రక్రియ సులభంగా ఉండటం, నాణ్యత ప్రమాణాలపై స్పష్టత, కొనుగోలు చేసిన పంటకు సకాలంలో నగదు చెల్లింపులు జరగడం కూడా అంతే ముఖ్యం. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వ కొనుగోలు వ్యవస్థను వినియోగించుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. తొమ్మిది రాష్ట్రాల్లో ఎన్‌సీసీఎఫ్ 10.55 లక్షల టన్నుల పప్పుధాన్యాలను కొనుగోలు చేసి, రైతులకు రూ.7,047 కోట్లను నేరుగా చెల్లించినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. ఈ కొనుగోళ్ల అనుభవాన్ని మరింత విస్తరించి, రైతులకు మార్కెట్ మద్దతు అందించడం మిషన్ విజయానికి కీలకం కానుంది.

ఉత్పత్తిలో పెరుగుదల.. దిగుమతులపై ప్రభావం

దేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తి క్రమంగా పెరుగుతున్నట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు సూచిస్తున్నాయి. 2024--25లో 256.83 లక్షల టన్నులుగా ఉన్న ఉత్పత్తి, 2025--26లో 274.09 లక్షల టన్నులకు చేరింది. అంటే ఒక ఏడాదిలో 17.26 లక్షల టన్నుల పెరుగుదల నమోదైంది. ఇదే సమయంలో సాగు విస్తీర్ణం 277.20 లక్షల హెక్టార్ల నుంచి 286.46 లక్షల హెక్టార్లకు పెరిగింది. హెక్టారుకు సగటు దిగుబడి 926 కిలోల నుంచి 957 కిలోలకు చేరినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి. సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు దిగుబడిలోనూ మెరుగుదల కనిపించడం సానుకూల పరిణామం. ఈ కాలంలో పప్పుధాన్యాల దిగుమతులు 31.52 శాతం తగ్గగా, ఎగుమతులు 13.40 శాతం పెరిగినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ మార్పులు కొనసాగాలంటే దేశీయ ఉత్పత్తి వినియోగదారుల అవసరాలకు సరిపడే స్థాయికి చేరుకోవాలి. పంటల మధ్య ధరల సమతుల్యత, రైతులకు లాభదాయకమైన మార్కెట్, వినియోగదారులకు అందుబాటు ధరలు వంటి అంశాలను సమన్వయం చేయాల్సి ఉంటుంది.

డిజిటల్ వేదికలతో పర్యవేక్షణ

వ్యవసాయ రంగంలో పారదర్శకత, సమర్థత పెంచేందుకు డిజిటల్ సాంకేతికతను కూడా మిషన్‌లో భాగంగా వినియోగిస్తున్నారు. కృషి మ్యాపర్, సాథీ, అగ్రిస్టాక్, ఈ--సమృద్ధి, విస్తార్ వంటి వేదికల ద్వారా విత్తనోత్పత్తి, ధ్రువీకరణ, విక్రయాలు, పంట దిగుబడులు, రైతులకు చెల్లింపులు వంటి అంశాలను పర్యవేక్షించేందుకు చర్యలు చేపడుతున్నారు. ఈ వ్యవస్థల ద్వారా రైతులకు అవసరమైన సమాచారం వేగంగా చేరవేయడం, విత్తనాల సరఫరాను మెరుగ్గా నిర్వహించడం, ప్రభుత్వ కొనుగోళ్లలో పారదర్శకత పెంచడం సాధ్యమవుతుందని భావిస్తున్నారు. అయితే డిజిటల్ సేవలు నిజంగా రైతులకు ఉపయోగపడాలంటే గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సదుపాయం, స్థానిక భాషల్లో సమాచారం, సులభమైన నమోదు ప్రక్రియ, సాంకేతిక సహాయం అందుబాటులో ఉండాలి.

లక్ష్యాల సాధనకు క్షేత్రస్థాయి అమలే కీలకం

పప్పుధాన్యాల్లో స్వయం సమృద్ధి సాధించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం దేశ వ్యవసాయ రంగానికి కీలకమైన అడుగు. రూ.11,440 కోట్ల పెట్టుబడితో విత్తనాల పంపిణీ, సాగు విస్తీర్ణం పెంపు, దిగుబడి మెరుగుదల, ప్రాసెసింగ్ సదుపాయాలు, కొనుగోలు భరోసా వంటి అంశాలను సమగ్రంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంది. అయితే ప్రణాళికల విజయాన్ని నిర్ణయించేది కాగితాలపై ఉన్న లక్ష్యాలు మాత్రమే కాదు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సరైన సమయంలో అందుతున్నాయా? ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయా? పంటకు గిట్టుబాటు ధర లభిస్తోందా? ప్రాసెసింగ్ యూనిట్లు నిర్ణీత సమయంలో అందుబాటులోకి వస్తున్నాయా? అనే ప్రశ్నలకు క్షేత్రస్థాయిలో సమాధానాలు లభించాలి. రైతులకు నిరంతర సాంకేతిక సహాయం, నీటి వనరులకు అనుగుణమైన పంటల ఎంపిక, పరిశోధనా సంస్థలతో సమన్వయం, పంట నిల్వ--మార్కెటింగ్ వ్యవస్థల బలోపేతం కూడా అవసరం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. మొత్తంగా.. పప్పుధాన్యాల్లో స్వయం సమృద్ధి సాధించడం రైతుల ఆదాయాన్ని పెంచడానికే కాకుండా దేశ పోషకాహార భద్రతను బలోపేతం చేయడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి దోహదపడుతుంది. 2030--31 నాటికి 350 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం ఎంతవరకు చేరుకుంటుందన్నది రాబోయే సంవత్సరాల్లో మిషన్ అమలు తీరుపైనే ఆధారపడి ఉంటుంది.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

డ్రైనేజీ సమస్యపై మాధవరం కృష్ణారావు క్షేత్రస్థాయి పరిశీలన

వార్త సంధ్య కూకట్‌పల్లి :
కేపీహెచ్‌బీ డివిజన్‌లోని ఎల్ఐజీ 22--23 ప్రాంతంలో డ్రైనేజీ పొంగుపర్లుతూ స్థానిక ప్రజలు పడుతున్న ఇబ్బట్లపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్పందించారు. సోమవారం ఆయన మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఆ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులు తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సమస్య పరిష్కారంలో తాత్సారం ఎందుకు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించిన ఆయన, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమన్వయంతో త్వరితగతిన పని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అలాగే, ఆ ప్రాంతంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో జీహెచ్ఎంసీ అధికారులు నిర్లక్ష్యం వీడాలని హెచ్చరించారు. ప్రజా సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ రాజేశ్ రాయ్, భవాని, వాటర్‌వర్క్స్ మరియు జీహెచ్ఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన అమలులో విశిష్ట సేవలకు నారాయణపేట జిల్లాకు జాతీయ స్థాయి గుర్తింపు

న్యూఢిల్లీలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక.

హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 12. :
నారాయణపేట జిల్లాలో ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలులో విశిష్ట సేవలు అందించినందుకు జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమవారం న్యూఢిల్లీలో వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమం, ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలులో జిల్లా యంత్రాంగం చేసిన కృషికి ఈ గుర్తింపు లభించడం విశేషం.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ..
ప్రధానమంత్రి ధన్‌ధాన్య కృషి యోజన లక్ష్యాలకు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడం, వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం వంటి అంశాల్లో అధికారులు అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో వ్యవసాయ రంగానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తూ, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ అవార్డు సాధనలో భాగస్వాములైన జిల్లా అధికారులందరికీ, వారి బృందాలకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారం, కృషి, బాధ్యతాయుతమైన పనితీరు ఈ విజయానికి పునాది అని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే బృంద స్ఫూర్తిని కొనసాగిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు జిల్లా అభివృద్ధిలో మరిన్ని మైలురాళ్లను సాధించాలని ఆకాంక్షించారు. నారాయణపేట జిల్లాకు లభించిన ఈ గుర్తింపు జిల్లా యంత్రాంగానికి మరింత బాధ్యతను పెంచిందని, రానున్న రోజుల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ అవార్డు ప్రేరణగా నిలుస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

మాజీ వార్డు సభ్యురాలు మసున పెంటమ్మ మృతి

-మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



ఆమనగల్లు, (వార్త సంధ్య) అక్టోబర్ 12. :
ఆమనగల్లు మునిసిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కాలనీకి చెందిన గ్రామ పంచాయితీ మాజీ వార్డు సభ్యురాలు మసున పెంటమ్మ సోమవారం మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న హైదరాబాద్ టెలికాం బోర్డు సభ్యుడు,వస్పుల జంగయ్య, ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, పురుషోత్తం లు సోమవారం మృతురాలు పెంటమ్మకు నివాళులర్పించిన అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతు రాలి కుటుంబానికిఅండగా ఉంటామని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు ఉన్నారు.

డబ్బులు పెట్టు.. అక్రిడేషన్ కార్డు పట్టు!

- నిబంధనలకు విరుద్ధంగా కార్డుల జారీ జరుగుతోందా?

- నిజమైన జర్నలిస్టులకు అన్యాయం.. అర్హత లేనివారికి అందలం!

- డబ్బులిస్తే కార్డు రెడీనా? కమిటీల కనుసన్నల్లో అక్రమాలంటూ ఆరోపణలు!

-రబ్బర్ స్టాంపులుగా డీపీఆర్వోలు.. కమిటీలపైకి నెపం నెడుతున్నారా?

-పదో తరగతి అర్హత లేనివారికీ కార్డులా? అర్హులైన జర్నలిస్టులకు నిరాశేనా?

-ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో అక్రిడిటేషన్ల జారీపై విమర్శలు

-అక్రమాలకు తావులేదన్న మంత్రి పొంగులేటి మాటలకు.. క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన ఎక్కడ?

హైదరాబాద్, అక్టోబర్ 12 , (వార్తసంధ్య):
తెలంగాణలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై మరోసారి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హత కలిగిన నిజమైన జర్నలిస్టులకు కార్డులు అందక ఇబ్బందులు ఎదురవుతుంటే, జర్నలిజంతో సంబంధం లేనివారికి, అర్హతలు లేనివారికి కార్డులు ఎలా మంజూరవుతున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం జరగాల్సిన అక్రిడిటేషన్ ప్రక్రియలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయన్న ఆరోపణలు జర్నలిస్టు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

డబ్బులుంటే చాలు.. కార్డు చేతిలో పడుతుందా?
ఏళ్ల తరబడి ప్రజా సమస్యలపై వార్తలు రాస్తూ, అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డు పొందడం కష్టంగా మారిందన్న ఆవేదన వ్యక్తమవుతోంది. మరోవైపు డబ్బులు చెల్లిస్తే కార్డు సులభంగా లభిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? ఎవరెవరి పాత్ర ఉంది? కార్డుల జారీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నాయి? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని జర్నలిస్టు వర్గాలు కోరుతున్నాయి.
అక్రిడిటేషన్ అనేది అర్హులైన జర్నలిస్టులకు నిబంధనల ప్రకారం కల్పించాల్సిన వృత్తిపరమైన గుర్తింపు. అలాంటి ప్రక్రియలో అక్రమాలకు తావుందన్న ఆరోపణలు రావడం ఆందోళనకరం. డబ్బులు చెల్లించలేని నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరిగి, వృత్తితో సంబంధం లేని పలుకుబడి కలిగిన వ్యక్తులకు ప్రయోజనం చేకూరితే మీడియా వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఈ అంశంపై ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి స్పందించి వాస్తవాలను వెల్లడించాల్సిన అవసరం ఉందని జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు.

పదో తరగతి అర్హత లేనివారికి కార్డులెలా?
అక్రిడిటేషన్ కార్డుల జారీకి నిర్దేశించిన విద్యార్హతలు, వృత్తిపరమైన అనుభవం, మీడియా సంస్థలకు సంబంధించిన నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కనీస విద్యార్హతలు లేనివారికి సైతం కార్డులు జారీ అయ్యాయన్న ఆరోపణలు నిజమైతే, వాటిపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. అర్హతలపై సందేహాలు ఉన్న వ్యక్తులకు కార్డులు ఎలా మంజూరయ్యాయి? దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి ప్రమాణాలు పాటించారు? విద్యార్హతల ధ్రువపత్రాలను అధికారులు స్వయంగా పరిశీలించారా? ధ్రువపత్రాల ప్రామాణికతను నిర్ధారించారా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.
అక్రిడిటేషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పరిశీలించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. నకిలీ ధ్రువపత్రాల ఆధారంగా కార్డులు పొందినవారు ఉన్నారన్న ఫిర్యాదులు వస్తే, వాటిని నిర్ధారించి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఆరోపణలపై వాస్తవాలు వెలుగులోకి రావాలంటే దరఖాస్తులు, ధ్రువపత్రాలు, కమిటీ సిఫారసులను పరిశీలించాల్సిందే.

డీపీఆర్వోలు అధికారులా? రబ్బర్ స్టాంపులా?
అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియలో జిల్లా స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన డీపీఆర్వోలు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నారా? లేక కమిటీ నిర్ణయాల పేరుతో బాధ్యతల నుంచి తప్పించుకుంటున్నారా? అన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కార్డుల జారీలో అవకతవకలపై ప్రశ్నిస్తే తమకేమీ తెలియదని, అంతా కమిటీకే తెలుసని అధికారులు చెబుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ని నిర్ణయాలు కమిటీలే తీసుకుంటే, జిల్లా స్థాయిలో అధికారుల బాధ్యత ఏమిటన్న ప్రశ్న జర్నలిస్టు వర్గాల నుంచి వ్యక్తమవుతోంది. మరికొందరు డీపీఆర్వోలు చిన్నచిన్న అభ్యంతరాలు చెబుతూ, కార్డులు మంజూరైన తర్వాత కూడా వాటిని జర్నలిస్టులకు అందించడంలో జాప్యం చేస్తున్నారన్న ఫిర్యాదులు ఉన్నాయి. కార్డు మంజూరైనప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోంది? ఏవైనా పత్రాలు అవసరమైతే ముందుగానే ఎందుకు తెలియజేయడం లేదు? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది. మరోవైపు, కార్డులు మంజూరు చేసే ముందు విద్యార్హతల ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించారా? ముఖ్యంగా పదో తరగతి ఒరిజినల్ మెమో లేదా వర్తించే ఇతర ధ్రువపత్రాలను ధ్రువీకరించారా? అన్న అంశంపై స్పష్టత అవసరం. నకిలీ సర్టిఫికెట్ల ఆధారంగా కార్డులు పొందినట్లు నిర్ధారణ అయితే, సంబంధిత దరఖాస్తుదారులతో పాటు పరిశీలనలో నిర్లక్ష్యం వహించిన అధికారుల బాధ్యతను కూడా నిబంధనల ప్రకారం నిర్ణయించాలి. ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, అర్హతలను నిర్ధారించాల్సిన సమాచార శాఖ ఈ ఆరోపణలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని జర్నలిస్టులు కోరుతున్నారు.

ప్రెస్ అకాడమీ చైర్మన్ జోక్యం ఎక్కడ?
ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నిజమైన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించాలని పలువురు జర్నలిస్టులు కోరుతున్నారు. ఇండిపెండెంట్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని కోరినప్పుడు కమిటీ నిర్ణయాలంటూ సమాధానాలు వస్తున్నాయని కొందరు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు. స్వతంత్ర జర్నలిస్టుల అర్హతలను పరిశీలించి న్యాయం చేయాల్సిన బాధ్యత ఎవరిది? కమిటీ నిర్ణయాల వెనుక ఉన్న ప్రమాణాలేమిటి? అర్హులైన ఫ్రీలాన్స్ జర్నలిస్టుల దరఖాస్తులు తిరస్కరణకు గురైతే అందుకు కారణాలు వెల్లడించాల్సిన అవసరం లేదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కొన్ని జిల్లాల్లో చైర్మన్‌కు సంబంధించిన యూనియన్ల నాయకుల ప్రభావంతోనే అక్రిడిటేషన్ కార్డుల జారీ జరుగుతోందని, కొందరికి ప్రాధాన్యత లభిస్తోందని జర్నలిస్టులు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత రికార్డులను పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది. అర్హతలు లేని వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా కార్డులు మంజూరైనట్లు తేలితే, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ణయించడంతో పాటు అక్రిడిటేషన్ వ్యవస్థలో లోపాలను సరిదిద్దాలని జర్నలిస్టులు కోరుతున్నారు. చైర్మన్ స్వయంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాలని, ఆరోపణలపై విచారణ జరిపించాలని, బాధ్యతల నిర్వహణలో లోపాలు నిర్ధారణ అయితే తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కొందరు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు చైర్మన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌ను కూడా వినిపిస్తున్నారు.

మంత్రి మాటలకు.. క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన ఎక్కడ?
సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రిడిటేషన్ విధానంపై చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలకు మధ్య వ్యత్యాసం ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. జర్నలిస్టులు తమ సమస్యలపై మంత్రికి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ స్పందన లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హత కలిగిన జర్నలిస్టుల వినతిపత్రాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? వాటిని పరిశీలించేందుకు ఏదైనా ప్రత్యేక వ్యవస్థ ఉందా? తిరస్కరణకు గురైన దరఖాస్తులపై పునఃపరిశీలనకు అవకాశం కల్పిస్తున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది. అక్రిడిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరగడంతో పాటు, అక్రమాలకు సంబంధించిన ఫిర్యాదులపై నిష్పక్షపాతంగా విచారణ జరగాలని జర్నలిస్టు వర్గాలు కోరుతున్నాయి.

ఇప్పటికైనా సమగ్ర విచారణ జరపాలి!
తెలంగాణలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియపై వస్తున్న ఆరోపణలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని జర్నలిస్టులు కోరుతున్నారు. గతంలో మంజూరైన కార్డులకు సంబంధించిన అర్హతలు, విద్యార్హతల ధ్రువపత్రాలు, మీడియా సంస్థల వివరాలు, కమిటీల సిఫారసులు, తిరస్కరణకు గురైన దరఖాస్తుల కారణాలను ప్రత్యేక విచారణ కమిటీ ద్వారా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయితే సంబంధిత డీపీఆర్వోలు, కమిటీ సభ్యులు లేదా ఇతర బాధ్యులపై వర్తించే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అదే సమయంలో, అర్హతలు ఉన్నప్పటికీ కార్డులు పొందలేకపోతున్న జర్నలిస్టుల దరఖాస్తులను పునఃపరిశీలించి న్యాయం చేయాలని కోరుతున్నారు. అక్రిడిటేషన్ కార్డు అనేది అమ్మకానికి పెట్టే వస్తువు కాదు. అది జర్నలిస్టు వృత్తిపరమైన గుర్తింపునకు ప్రతీక. ఆ గుర్తింపు డబ్బులు, పలుకుబడి లేదా వ్యక్తిగత పరిచయాల ఆధారంగా కాకుండా నిబంధనలు, అర్హతల ఆధారంగా మాత్రమే మంజూరు కావాలి. అక్రిడిటేషన్ ప్రక్రియపై నమ్మకం నిలబెట్టాలంటే ప్రభుత్వం పారదర్శకతను పెంచి, ఆరోపణలపై వాస్తవాలను ప్రజల ముందుంచాలని జర్నలిస్టు సంఘాలు కోరుతున్నాయి.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

-ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చూడాలి: ఎస్పీ డి.జానకి

మిడ్జిల్ (వార్త సంధ్య) అక్టోబర్ 12.
మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు తమ వ్యక్తిగత, కుటుంబ, భూ వివాదాలు, ఇతర సమస్యలకు సంబంధించి అందజేసిన దరఖాస్తులను ఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి, సమస్యల వివరాలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, బాధితుల సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై జాప్యం లేకుండా తక్షణమే స్పందించాలని, ప్రతి దరఖాస్తుపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడం, వారి సమస్యలకు పరిష్కారం చూపడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొంటూ, ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖను సంప్రదించినప్పుడు వారికి న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, (వార్త సంధ్య) అక్టోబర్ 12.
ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని,ప్రతి ఓటరుకు న్యాయం జరగాలని ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత ఉండాలని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై జవాబుదారీతనం కోరుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించాలని డిమాండ్ చేస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఓటర్ల హక్కుల పరిరక్షణ, ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఇండియా కూటమి నాయకులు ఈ నిరసన ద్వారా తమ డిమాండ్లను ముందుకు తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

అతడి నిర్ణయమే ఫైనల్..

- పెళ్లి పుకార్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన మమితా బైజు



ప్రేమలు సినిమాతో తెలుగులో మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది మలయాళ భామ మమితా బై . ఇటీవలే సూర్యతో నటించిన విశ్వనాథ్ అండ్ సన్స్ మూవీతోపాటు బెత్లెహామ్ కుటుంబ యూనిట్ సినిమాలతో మంచి హిట్స్‌ను ఖాతాలో వేసుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయిన ఈ భామ పెళ్లిపై వస్తున్న పుకార్లకు ఫుల్ స్టాప్ పెడుతూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.తాను ఎవరిని పెళ్లి చేసుకుంటాననే విషయంతోపాటు తన జీవితంలోని ప్రతీ స్టెప్‌ను తన సోదరుడు మిథున్ బైజు నిర్ణయిస్తాడని చెప్పింది మమితా బైజు. నేను, నా సోదరుడు మిథున్ బైజు స్నేహితుల కంటే ఎక్కువ. నాకు సంబంధించి ప్రతీ నిర్ణయం మిథునే తీసుకుంటాడు. నా పెళ్లి విషయంలో కూడా మిథున్ తీసుకునే నిర్ణయమే ఫైనల్. నాకు వచ్చే లవ్ ప్రపోజల్స్ ను హ్యాండిల్ చేసేది కూడా అతడే.. అంటూ కామెంట్ సెక్షన్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మమితా బైజు ఏంటీ..? అని రాసి ఉన్న డైలామాతో కూడిన మినియన్ స్టిక్కర్‌ను పోస్ట్ చ్ట?స్తూ తన పెళ్లిపై వస్తున్న పుకార్లకు చెక్ పెట్టింది.

'రామాయణ' రెండో ట్రైలర్ దసరాకేనా..

-అక్టోబర్ 20న మరో భారీ అప్‌డేట్!

భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత భారీ అంచనాలు నెలకొల్పుతున్న చిత్రాల్లో 'రామాయణ' కూడా ఒకటి. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ పౌరాణిక గాథలో బాలీవుడ్ స్టార్ రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీతాదేవిగా, కన్నడ స్టార్ యశ్ రావణుడిగా కనిపించనున్నారు. అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో చిత్రానికి సంబంధించిన రెండో థియేట్రికల్ ట్రైలర్‌ను దసరా సందర్భంగా విడుదల చేయనున్నారనే ప్రచారం ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.'రామాయణ' చిత్రానికి సంబంధించిన రెండో ట్రైలర్‌ను అక్టోబర్ 20, 2026న విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. అదే రోజున ప్రపంచవ్యాప్తంగా ముందస్తు టికెట్ విక్రయాలు కూడా ప్రారంభం కానున్నాయని కథనాలు పేర్కొంటున్నాయి. అయితే రెండో ట్రైలర్ విడుదల తేదీపై చిత్ర నిర్మాణ సంస్థ నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. దసరా పండుగ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేస్తే సినిమాపై ఉన్న అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా శ్రీరాముడి శక్తి, రావణుడి భీకరమైన రూపాన్ని ప్రధానంగా చూపిస్తూ ఈ కొత్త ట్రైలర్‌ను రూపొందిస్తున్నారనే వార్తలు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే ట్రైలర్‌లో ఉండబోయే సన్నివేశాల వివరాలపై కూడా అధికారిక స్పష్టత రావాల్సి ఉంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి పాత్రలో నటిస్తుండగా, సాయిపల్లవి సీతాదేవిగా కనిపించనున్నారు. ఇక 'కేజీఎఫ్' చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న యశ్.. రావణుడి పాత్రను పోషిస్తున్నారు. ఈ ముగ్గురు ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనుండటంతో సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచే అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.శ్రీరాముడి ధర్మం, రావణుడి శక్తి, సీతాదేవి పాత్ర చుట్టూ సాగే కథను అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో తెరపైకి తీసుకురావడమే చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రణ్‌బీర్, యశ్ పాత్రల రూపకల్పన ఎలా ఉండబోతోందనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. యశ్ కూడా నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సమాచారం.

రామ్ చరణ్ -- అనిరుధ్ కాంబినేషన్ ఫిక్స్..

-క్రేజీ కాంబోపై భారీ అంచనాలు!

టాలీవుడ్‌లో ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాలకు సంగీతం అందించే విషయంలో అనిరుధ్ రవిచందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. తనదైన సంగీతంతో దక్షిణాది సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఈ యువ సంగీత దర్శకుడు.. ఇప్పుడు మెగా అభిమానులు ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న ఓ క్రేజీ కాంబినేషన్‌లో భాగం కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. మెగాపవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనున్నారనే వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది.రామ్ చరణ్‌కు టాలీవుడ్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. మరోవైపు అనిరుధ్ రవిచందర్ తన సంగీతంతో భారీ సినిమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. ఆయన స్వరపరిచిన పాటలు, నేపథ్య సంగీతం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. దీంతో చరణ్ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తే ఎలా ఉంటుందనే ఆసక్తి చాలాకాలంగా అభిమానుల్లో ఉంది. ఇప్పుడు రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో రానున్న చిత్రానికి అనిరుధ్ పేరు వినిపిస్తుండటంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. అయితే ఈ కాంబినేషన్‌పై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. రామ్ చరణ్, అనిరుధ్ కలిసి పనిచేయాల్సిన అవకాశం గతంలోనే వచ్చినట్లు తెలుస్తోంది. చరణ్ నటించిన యాక్షన్ చిత్రం 'బ్రూస్ లీ'కి తొలుత అనిరుధ్‌ను సంగీత దర్శకుడిగా ఎంపిక చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే చివరకు ఆ సినిమాకు ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. అప్పట్లో రామ్ చరణ్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తిని అనిరుధ్ సామాజిక మాధ్యమాల్లో కూడా వ్యక్తం చేసినట్లు అభిమానులు గుర్తుచేస్తున్నారు. దీంతో వీరిద్దరి కలయిక ఎప్పుడు సాధ్యమవుతుందనే చర్చ అప్పటి నుంచే కొనసాగుతోంది. ఇప్పుడు సుకుమార్ దర్శకత్వంలో రూపొందనున్న సినిమా కోసం ఈ కాంబినేషన్ కుదిరిందనే ప్రచారం రావడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అమ్మాయి షూటింగ్‌కి బయలుదేరింది

ఆ సినిమా తర్వాత రెండేండ్లపాటు నటనకు దూరంగా ఉన్న నివేదా.. మళ్లీ కెమెరా ముందుకు రానున్నది. 'శ్రీమతి' అనే ఫ్యామిలీ డ్రామాలో ఆమె నటించనున్నారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రం షూటింగ్ త్వరలో ప్రారంభం కానున్నది. ఈ కొత్త ప్రయాణం గురించి నివేదా థామస్ తన సోషల్ మీడియా వేదికగా స్పందించింది. 'అంతా సిద్ధమైంది.. ఓ కొత్త ప్రపంచంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నాను.ఇది నాకు తెలిసిన ప్రపంచమే అయినప్పటికీ ఎంతో అవసరమైనదీ.. ప్రత్యేకమైనది. కొత్త సినిమా సెట్‌లో మొదటి రోజు దగ్గర పడుతుండటంతో నాలో ఓ రకమైన ఆందోళనగా భయంగా ఉంది. ఇది ఆతృత కాదు. పని మొదలుపెట్టాలనే ఉత్సాహం. ఓ అమ్మాయి సినిమా చిత్రీకరణ కోసం బయలుదేరింది' అని నివేదా పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.

డ్యాన్స్ షో ఆఫర్ వస్తే అనుపమ పరమేశ్వరన్ షాకయ్యిందట..

రింగురింగుల జుట్టుతో కుర్రకారు మనసులో చెరగని ముద్రవేసుకుంది కేరళ చిన్నది అనుపమ పరమేశ్వరన్. మలయాళంతోపాటు తెలుగు, తమిళ భాషల్లో స్టార్ యాక్టర్లతో కలిసి నటిస్తూ సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఈ బ్యూటీని ఒక ఆఫర్ సర్‌ప్రైజ్ చేసిందట. ఇంతకీ ఏ సినిమానో అనుకుంటున్నారా..? కాదండి.. అనుపమకు ఓ పాపులర్ డ్యాన్స్ రియాలిటీ షో నుంచి ఆఫర్ వచ్చింది. తెలుగు రియాలిటీ డ్యాన్స్ షో 'ఢీ' నయా సీజన్‌కు జడ్జిగా చేయాలని ఆఫర్ రావడంతో షాకయ్యానని చెప్పింది అనుపమ.ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో అనుపమ మాట్లాడుతూ.. సినిమాలకు అతీతంగా కొత్త అవకాశాలను అన్వేషించడం తనకు ఇష్టమని చెప్పింది. సినిమాలో తన మార్క్ చూపించిన తర్వాత షార్ట్ ఫిల్మ్, మ్యూజిక్ వీడియోల్లో నటించే అవకాశాలు వచ్చాయని... ఢీ షోకు జడ్జిగా చేయాలనే ఆఫర్ వస్తుందని తానెప్పుడు ఊహించలేదని, డిఫరెంట్ ఫార్మాట్లలో ప్రయోగాలు చేయడాన్ని ఎంజాయ్ చేయడం వల్ల తాను షో చేసేందుకు ఒప్పుకున్నానని చెప్పుకొచ్చింది. ఎప్పుడైనా కొంతగా ప్రయత్నించే ఆసక్తికరమైన అవకాశాలు వస్తే స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానంది అనుపమ. డ్యాన్స్ షోకు జడ్జిగా చేయాలని అనుపమ నిర్ణయించుకోవడం కొత్త అనుభవాలను ఆవిష్కరించుకోవాలనే తన తపనను ప్రతిబింబిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరి డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా ప్రేక్షకుల దగ్గర అనుపమ ఎలాంటి మార్కులు కొట్టేస్తుందనేది చూడాలి.

సర్దార్ డైరెక్టర్‌తో యశ్ సినిమా..

క్రేజీ టాక్ నిజమయ్యేనా..?

కార్తీ హీరోగా నటించిన సర్దార్ సినిమాతో మంచి హిట్ అందుకున్నాడు కోలీవుడ్ డైరెక్టర్ పీఎస్ మిత్రన్. అయితే భారీ అంచనాల మధ్య వచ్చిన సీక్వెల్ ప్రాజెక్ట్ సర్దార్ 2 మాత్రం బాక్సాఫీస్ వద్ద ఢీలా పడిపోయింది. తాజాగా ఈ తమిళ దర్శకుడికి సంబంధించిన క్రేజీ వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. పీఎస్ మిత్రన్ ఇండియానా జోన్స్ ఫ్రాంచైజీ స్పూర్తిగా ఓ ఎక్షయిటింగ్ అడ్వెంచరస్ ఫిల్మ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట.ఇందులో కన్నడ స్టార్ యాక్టర్ యశ్ హీరోగా కనిపించబోతున్నాడట. తాజా టాక్ ప్రకారం పీఎస్ మిత్రన్ యశ్ కథ వినిపించగా.. సినిమా ఐడియా యశ్‌కు బాగా నచ్చిందని ఇన్‌సైడ్ టాక్. ఇందులో యశ్ చాలా కొత్త గెటప్‌లో కనిపించబోతున్నాడట. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఈ ఇద్దరి కాంబో సెట్స్‌పైకి వెళ్లడం పక్కా అని తెలుస్తోండగా.. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యశ్ ప్రస్తుతం నితేశ్ తివారి తెరకెక్కిస్తున్న రామాయణ సినిమాలో నటిస్తున్నాడు. ఇందులో రావణుడిగా కనిపించబోతున్నాడు యశ్. దీంతోపాటు యశ్ ప్రస్తుతమున్న ఇతర సినిమాల కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన తర్వాత పీఎస్ మిత్రన్ ప్రాజెక్టు ముందుకు కదలనుందనే చర్చ నడుస్తోంది. మరి యశ్-పీఎస్ మిత్రన్ కాంబినేషన్ సిల్వర్ స్క్రీన్‌పైకి రావాలంటే ఎన్నాళ్లు వేచి ఉండాలో మరి.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.